పేజీలు :12
వెల :5/-


# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com
మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 21 మంగళవారం 21-4-2026 పేజీలు 12 వెల 5/-





# నేను చావను నా కొడకా!

## పొద్దున లేస్తే కేసీఆర్ చావాలని అంటరా!

**ఈ వెధవలు చావాలని పదేపదే అంటే కేసీఆర్ చస్తాడా?**

**ఇక్కడి దరిద్రం పోయేదాకా పనిచేస్తూనే ఉంటా**

**కాంగ్రెస్ హయాంలో కుంభకోణాలు తప్ప.. అభివృద్ధి లేదు**

**మూసీ వెంట గరీబోళ్లను ఏడిపిస్తున్నారు**

**బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైడ్రాను ఎత్తేస్తాం**

**జగిత్యాల సభలో కేసీఆర్..**

**బీఆర్ఎస్‌లో చేరిన జీవన్‌రెడ్డి**

**హైదరాబాద్, ఏప్రిల్ 20**

“పొద్దున లేస్తే.. కేసీఆర్ చావాలె అంటరు. నువ్వు వెయ్యి జన్మలెత్తినా నేను చావను నా కొడకా! పిల్లి శాపానికి ఉట్టి తెగిపడతదా? ఈ వెధవలు చావాలంటే కేసీఆర్ చస్తడా? నాకు 72 ఏళ్లు వచ్చాయి.. జీవన్‌రెడ్డికి అంతకన్నా ఎక్కువ. మీ దీవెనలు మాకుంటే.. వయోభారం ఉన్నా సరే రాష్ట్రం కోసం పనిచేస్తాం. ఇక్కడి దరిద్రం పోయేవరకు, ఇది మా తెలంగాణ.. మేం గర్వంగా బతుకుతామని అన్నివర్గాల ప్రజలు మంచిగా బతికేదాకా చివరి శ్వాస వరకు పనిచేస్తూ దూసుకుపోదాం. జగిత్యాల యుద్ధం మీ వంతు.. తెలంగాణ యుద్ధం మా వంతు” అని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ సీనియర్ నేత టి.జీవన్‌రెడ్డి బీఆర్ఎ?స‌లో చేరిన సందర్భంగా జగిత్యాలలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో అన్నీ స్కామ్‌లే తప్ప.. ఎటువంటి అభివృద్ధి లేదని, అన్ని వర్గాలనూ మోసం చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో మిషన్ భగీరథను ఐదేళ్లలో పూర్తిచేసి.. ప్రతి గ్రామానికీ, మారుమూల తండాలు, పల్లెలకు తాగునీరు అందించామని, ఇప్పుడెందుకు నీళ్లు రావడంలేదని ప్రశ్నించారు. “ఏడాదిలోపు 24 గంటలు కరెంటు ఇచ్చినం. ఈ దరిద్రులకు రాజ్యాన్ని అప్పగించే ముందు 20 వేల మెగావాట్ల విద్యుత్‌ను తెచ్చాం. అలాంటిది.. ఇప్పుడేమైంది? ఓట్లేసేటప్పుడు ఆలోచించమని చిలకలకు చెప్పినట్లు చెప్పిన. కొందరు విన్నరు.. కొందరు వినలేదు. ఇప్పుడు తప్పు చేశామని బాధపడుతున్నారు” అని కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ 1.7 శాతం ఓట్ల తేడాతో మాత్రమే ఓటమి పాలైందని కేసీఆర్ అన్నారు. ఏం పరిపాలన చేస్తరో చెయ్యనీ, వాళ్లకు కూడా అవకాశం ఇవ్వాలని తాను మాట్లాడలేదని, బయటకు రాకుండా ఊరుకున్నానని తెలిపారు. ఈ పాలకులు ఎక్కడ చూసినా చిల్లర మాటలు తప్ప.. ఒక్కటైనా గొప్ప స్కీమ్ తెచ్చారా? అని ప్రశ్నించారు. అన్నింటా తెలంగాణను నంబర్‌వన్‌లో నిలిపామని, అలాంటి రాష్ట్రం ఇప్పుడేమైందని అన్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణను అన్ని రంగాల్లో వెనకబాటుకు గురిచేశారని, సాగునీటి వనరుల్లేక రైతాంగం బతుకుదెరువు కోసం ఇతర చోట్లకు వలస వెళ్లే పరిస్థితి ఉండేదని, పాలమూరు జిల్లాలోని 90 శాతం యువత ముంబయికి పనుల కోసం వెళ్లేవారని గుర్తు చేశారు. గత పాలకుల వివక్ష కారణంగా అభివృద్ధికి నోచుకోని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి వైపు నడిపించే ఉద్దేశంతోనే తెలంగాణ పార్టీ పెట్టి.. ఉద్యమించి రాష్ట్రాన్ని సాధించుకోగలిగామని తెలిపారు. అసెంబ్లీలో తెలంగాణ పదాన్ని వాడటమే నిషేధించిన పరిస్థితుల్లో.. రాష్ట్రాన్ని సాధించుకోవడమే కాకుండా తొలి పదేళ్లలో దేశంలోనే నంబర్ వన్‌గా నిలుపుకోగలిగామని అన్నారు.

# జమ్మూకశ్మీర్‌లో ఘోర బస్సు ప్రమాదం

**21 మంది మృతి**

**మరో 51 మందికి గాయాలు**

**కొండ పైనుంచి బస్సు బోల్తా..**

**100 మీటర్ల ఎత్తు నుంచి పడిపోవడంతో నుజ్జునుజ్జు**

**ఉధంపూర్ జిల్లాలో ఘటన**



**జమ్మూ, ఏప్రిల్ 20:**

జమ్మూకశ్మీర్‌లోని ఉధంపూర్ జిల్లాలో సోమవారం ఘోర బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో కిక్కిరిసిన ఓ ప్రైవేటు బస్సు కొండ పైనుంచి కిందకు పడిపోవడంతో 21 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 51 మంది గాయాలపాలయ్యారు. బస్సు వచ్చి ఒక ఆటో రిక్షాపై పడింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న వారు గాయాలపాలైనట్టు అధికారులు తెలిపారు. రామ్‌నగర్ ప్రాంతంలో కొండపై ఉన్న కగోర్ట్ గ్రామానికి సమీపంలో ఉదయం దాదాపు 10 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మలుపు వద్ద బస్సుపై డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్ల ఈ దుర్ఘటన జరిగినట్టు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే ఆ కొండ మార్గం గుండా వెళ్తున్న ఆర్మీ కాన్వాయ్ సహాయక చర్యలకు ఉపక్రమించింది. బస్సు దాదాపు 100 మీటర్ల పైనుంచి పడిపోవడం వల్ల నుజ్జునుజ్జయింది. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సంతాపం ప్రకటించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50వేల చొప్పున పరిహారాన్ని ప్రధాని ప్రకటించారు. ఈ ప్రమాదం హృదయ విదారకమని, మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి అన్ని విధాలా సహాయాన్ని అందిస్తామని జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా హామీ ఇచ్చారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, తీవ్రంగా గాయపడిన వారికి రూ.లక్ష చొప్పున, స్వల్పంగా గాయాలైన వారికి రూ.50 వేల చొప్పున పరిహారాన్ని సీఎం ప్రకటించారు.

# తమిళనాడులో బిహార్ నమూనా

**అన్నాడీఎంకేని తప్పించి సీఎంగా బీజేపీ అభ్యర్థి**

**ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేత రాహుల్**



**చెన్నై, ఏప్రిల్ 20**

నితీశ్‌ను సీఎంగా ఒక వ్యూహం ప్రకారం తప్పించిన బిహార్ నమూనానే బీజేపీ తమిళనాడులో కూడా అమలు చేయాలని అనుకుంటోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. సోమవారం తమిళనాడులోని తూత్తుకుడిలో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న రాహుల్.. బీజేపీ, ప్రధాని మోదీ టార్గెట్‌గా తీవ్ర ఆరోపణలు, విమర్శలు చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాలకు అనుగుణంగా మోదీ నడుచుకుంటున్నారని అన్నారు. ‘ట్రంప్ దూకమని చెప్తే.. మన ప్రధాని అది కూడా చేసేస్తారు’ అంటూ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో యుద్ధం ప్రారంభం కావడానికి ముందు, ట్రంప్ చెప్పిన మాటకు తలొగ్గి మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించారన్నారు. ‘మోదీ అలా ప్రవర్తించేందుకు కారణం.. ఎప్‌స్టీన్ ఫైల్స్, అదానీ’ అని పేర్కొన్నారు. అన్నాడీఎంకే ద్వారా తమిళనాడును తమ నియంత్రణలో పెట్టుకోవాలని బీజేపీ భావిస్తోందన్నారు.

# ఏపీ అంటే అన్నపూర్ణ

**దేశానికి అన్నం పెట్టిన రాష్ట్రం.. ఆకలితో ఎవరూ ఉండకూడదు**

**ప్రతి ఒక్కరూ స్ఫూర్తిదాతగా మారాలి**

**త్వరలో మరో ఐదు అన్న క్యాంటీన్లు**

**ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి**



**విజయవాడ, ఏప్రిల్ 20:**

“ఆంధ్రప్రదేశ్ అంటే అన్నపూర్ణ. ఒకప్పుడు దేశానికే అన్నం పెట్టిన రాష్ట్రం. అలాంటి రాష్ట్రంలో పేదలు ఎవరూ ఆకలితో ఉండకూడదు. వారి ఆకలి తీర్చడానికి ప్రతి ఒక్కరూ స్ఫూర్తిదాతలుగా మారాలి.” అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. సోమవారం చంద్రబాబు 76వ పుట్టిన రోజును పురస్కరించుకుని సతీమణి భువనేశ్వరితో కలిసి విజయవాడ పటమటలోని అన్న క్యాంటీన్‌లో పేదలు, సాధారణ ప్రజల మధ్య గడిపారు. తొలుత అన్న క్యాంటీన్‌కు వచ్చిన వారికి చంద్రబాబు దంపతులు స్వయంగా అల్పాహారం వడ్డించారు. అనంతరం అందరితో కలిసి వారు కూడా అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా పలువురితో మాట్లాడి.. వారి కష్టసుఖాలు తెలుసుకున్నారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాటాడారు. “పుట్టినరోజు నాడు అన్న క్యాంటీన్‌లో పేదలతో కలిసి అల్పాహారం తీసుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఆకలితో ఎవరూ ఉండకూడదన్న ఉద్దేశంతోనే అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశాం. ఈ బృహత్తర యజ్ఞంలో స్ఫూర్తిదాతలు సైతం ముందుకు రావాలి. పేదలు.. హోటళ్లకు వెళ్లి తినాలంటే రూ.100 వెచ్చించాల్సి వస్తోంది. కానీ.. అన్న క్యాంటీన్లలో రూ.5కే అందిస్తున్నాం. క్యాంటీన్లను నిర్వహిస్తున్న ‘ఇస్కాన్’ బాగా పనిచేస్తోంది. ప్రస్తుతం 269 అన్న క్యాంటీన్లు ఉన్నాయి. ఇటీవలే 62 కొత్త క్యాంటీన్లను ప్రాంభించాం. రాబోయే రోజుల్లో మరో ఐదు క్యాంటీన్లను ప్రారంభిస్తాం.” అని తెలిపారు. అన్న క్యాంటీన్ వద్ద సీఎంకు పలువురు అధికారులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్‌కుమార్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖం బాబు, డీసీపీ కృష్ణకాంత్ పటేల్ తదితరులు ‘హ్యాపీ బర్త్‌డే సర్’ అని చంద్రబాబుకు శుభాకాంక్షలు చెప్పారు. తన పుట్టినరోజును పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లలో ఉచితంగా అల్పా హారం, భోజనం అందించేందుకు రూ.76 లక్షలు విరాళంగా ఇచ్చిన సతీమణి భువనేశ్వ రిని చంద్రబాబు అభినందించారు. ఇదొక స్ఫూర్తిదాయక కార్యక్రమమని వ్యాఖ్యానించారు.

# ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేస్తా..

## సీఎం రేవంత్ రెడ్డి



**అలా చేయకపోతే నా పేరు మార్చుకుంటా**

**వచ్చే ఎన్నికల్లో నువ్వో నేనో చూసుకుందాం**

**కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్**

**ఆ దరిద్రుడు పేదలకు ఇళ్లు ఇవ్వలేదు కానీ ఆయన, కొడుకు, బిడ్డ ఫాంహౌజ్‌లు కట్టుకున్నారు**

**15 ఎంపీ స్థానాలు గెలిచి రాహుల్‌ను ప్రధానిని చేద్దాం**

**వైఎస్-డీఎస్‌లా మహేశ్, నేను.. మళ్లీ అధికారంలోకి**

**భూపాలపల్లి జిల్లా బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి**

**వరంగల్ , ఏప్రిల్ 20**

“పాపాల భైరవుడు కేసీఆర్. ఆ దరిద్రుడు పేదలకు ఇళ్లు ఇవ్వలేదు. కానీ, ఆయనో ఫాంహౌజ్.. కొడుకో ఫాంహౌజ్.. అల్లుడో ఫాంహౌజ్.. బిడ్డో ఫాంహౌజ్ మాత్రం కుట్టుకున్నారు. వాస్తు మంచిగ లేదని ప్రగతి భవన్, సచివాలయం కట్టాడు. వచ్చే ఎన్నికల్లో నువ్వో నేనో చూసుకుందాం కేసీఆర్! ప్రజా పాలనా.. పాపాల భైరవుడా!? రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌కు ఇప్పుడున్న ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేయకపోతే నా పేరు మార్చుకుంటా” అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్ చేశారు. కేసీఆర్ చేసిన పాపాలకు ఇదే ఆటవిక రాజ్యమైతే.. అడవిలో ఆయనను చెట్టుకు ఉరేసినా తప్పు లేకుండా పోయేదని మండిపడ్డారు. నిజాం సర్కార్లో అయితే కేసీఆర్‌ను చెట్టుకు కట్టేసి కొట్టేవారన్నారు. భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని నస్తురుపల్లిలో సోమవారం జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంతకు ముందు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఇతర మంత్రులతో కలిసి రైతు భరోసా రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రైతు భరోసా పథకంలో భాగంగా రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. మొదటి, రెండు విడుతల్లో కలిపి రూ.5,700 కోట్లు జమ చేశామని, ఇంకో రూ.3,300 కోట్లు జమ చేస్తామని చెప్పారు. వ్యవసాయం దండగ కాదు.. పండగ చేయాలనే గొప్ప సంకల్పం తీసుకున్నామన్నారు. రైతులు పండించిన సన్న వడ్లను 3.15 కోట్ల మంది పేదలకు సన్న బియ్యంగా అందిస్తున్నామన్నారు. “స్వాతంత్రం వచ్చిన నాటి నుండి గొప్పలు చెప్పుకునేవాళ్లు పేదవాళ్లకు సన్నబియ్యం ఇయ్యాలనే ఆలోచన చేసిర్రా!? గడీల్లో ఉండి బిర్యానీలు తినుకుంటూ దొడ్డు బియ్యం ఇచ్చారు. ఆనాడుసమ్మక్క సారలమ్మ సాక్షిగా నేను, ఆదిలాబాద్‌లో భట్టి విక్రమార్క చేసిన పాదయాత్రల్లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం.. ఏడాది తిరిగేలోగా రైతు రుణమాఫీ చేశాం. దేశానికే ఆదర్శంగా నిలబడ్డాం” అని వ్యాఖ్యానించారు.“పేదల కళ్లలో ఆనందం చూస్తున్నందుకు ప్రజా పాలన పోవాల్నా!? ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఇచ్చినందుకు పోవాల్నా..? తెలంగాణ ఉద్యమంలో సమిధలైన శ్రీకాంతచారి, కిష్టయ్య ఆలోచనలతో ఏడాదిలోనే 70 వేల ఉద్యోగాలు ఇచ్చినందుకు పోవాల్నా.. సన్న బియ్యం ఇస్తునందుకు పోవాల్నా!? 200 యునిట్ల ఉచిత కరెంట్ ఇస్తున్నందుకు పోవాల్నా? రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసినందుకు పోవాల్నా, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నందుకు పోవాల్నా!? బ్యాంకు లింకేజీ రుణాలు ఇస్తూ కోటి మంది మహిళల్ని కోటీశ్వరులను చేయాలనుకుంటున్నందుకు పోవాల్నా, వేములవాడ, బాసర సరస్వతి, కాళేశ్వరం క్షేత్రం, భద్రాచలం రాముల వారి గుడిని అభివృద్ధి చేస్తున్నందుకు పోవాల్నా!?” అంటూ సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. డబుల్ బెడ్‌రూం ఇస్తామని డబ్బా ఇళ్లు ఇచ్చాడని కేసీఆర్‌పై ధ్వజమెత్తారు. ఆనాడు బతుకమ్మ పేరిట ఇచ్చిన చీరెలను పొలాలకు కట్టుకున్నారని, నేడు సీతక్క నేతృత్వంలో ఇచ్చిన చీరలతో ఆడపడుచులు పాలపిట్టల్లా కనిపిస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రజల ఆశీర్వాదం ఉంటే ఎంత మందినైనా తొక్కుకుంటూపోతామని వ్యాఖ్యానించారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో 15 ఎంపీ సీట్లు గెలిచి రాహుల్‌ను ప్రధాన మంత్రిని చేసుకుందామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా.. ప్రతిపక్షాలను వంద కిలో మీటర్ల గొయ్యి తీసి పాతిపెడదామని అన్నారు. “ఎంపీ ఎన్నికల్లో, సర్పంచ్ ఎన్నికల్లో, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కేసీఆర్‌ను ఓడించాం.

### మహేంద్ర హిల్స్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీలో నిర్వహించిన

# వెల్ఫేర్ వీక్ వేడుకల్లో హైదరాబాద్ కలెక్టర్ హరి చందన








**బాపట్ల కృష్ణమోహన్,మీడియా టుడే, ఏప్రిల్ 20:** ప్రజాసంక్షేమం కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించాలనే దిశగా చర్యలు తీసుకుంటున్న హైదరాబాద్ కలెక్టర్. ఈ సందర్భంగా ఆమె పాఠశాల వంటగది మరియు భోజనశాలను పరిశీలించి, పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు. అలాగే నిర్దేశిత మెనూ ప్రకారం పోషకాహారం సమయానికి అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కలెక్టర్ సత్కరించి,వారితో కలిసి భోజనం చేశారు. విద్యార్థులు విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించి,ఉజ్వల భవిష్యత్తు వైపు ముందుకు సాగాలని ప్రోత్సహించారు. విద్యార్థులను ఉన్నత లక్ష్యాలు సాధించాలని ప్రోత్సహించారు..

# శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి పనులు

### నూతన బస్టాండ్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన




**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే** జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి కోసం రూ. 198 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పునర్ అభివృద్ధి నిర్మాణ పనులకు, అలాగే రూ. 3.70 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న కాళేశ్వరం బస్టాండ్ పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, గడ్డం వివేక్ , పార్లమెంట్ సభ్యులు వేం రెడ్డి నరేందర్ రెడ్డి, వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకుని మహా రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం శుభానంద దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులకు స్వామివారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. కాళేశ్వరం విచ్చేసిన ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పుష్ప గుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు.

**మేడిగడ్డ బ్యారేజీ పరిశీలన**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, చీఖా చైర్మన్ అనిల్ జైన్, ఉన్నతాధికారులు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు 20, 21, 22 వద్ద బోర్ రిగ్స్ ద్వారా జియో టెక్నికల్, జియో ఫిజికల్, జీపీఆర్, శాంపిల్స్ సేకరణను పరిశీలించిన పనులను పరిశీలించిన సీఎం, మంత్రులు, ఉన్నతాధికారులు.

**520 బోర్ రిగ్స్ ద్వారా శాంపిల్స్ సేకరించి సీడబ్ల్యూ పీఆర్ఎస్‌కు పంపనున్న ప్రభుత్వం**

అక్కడ ల్యాబ్ లో పరీక్షల అనంతరం బ్యారేజ్ డ్యామేజీపై పూర్తి అవగాహన రానుంది. బ్యారేజ్ వద్ద సీకేంట్ పైల్స్ కు సంబంధించి ప్యారలల్ క్రాస్ హోల్ సెస్మిక్ టెస్ట్ వివరాలను ముఖ్యమంత్రికి వివరిస్తున్న అధికారులు.

# శిశుమందిర్ అభివృద్ధికి సహకరిస్తా

### కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 20 :** కరీంనగర్ పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాల అభివృద్ధి, ప్రగతి కార్యక్రమాలపై వివరణ ఇవ్వడానికి పాఠశాల ప్రతినిధుల బృందం ఈరోజు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ బృందంలో కార్యదర్శులు ఎలగందుల సత్యనారాయణ, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, గట్టు శ్రీనివాస్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోర రణధీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలు చేస్తున్న విద్యా విధానాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యార్థుల్లో నైతిక విలువల పెంపుదల వంటి అంశాలను వివరంగా తెలియజేశారు. శిశుమందిర్ పాఠశాలలు మెరుగైన విద్యతో పాటు సద్గుణాలు, సంస్కారాలను పెంపొందిస్తూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని మంత్రి ప్రశంసించారు. తాను కూడా శిశుమందిర్ పాఠశాలలో విద్యాభ్యాసం చేసి ఈ స్థాయికి చేరుకున్నానని పేర్కొంటూ, శిశుమందిర్ పాఠశాలల బలోపేతం దేశ నిర్మాణానికి శుభసూచకమని అభిప్రాయపడ్డారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

# పాఠశాలల్లో పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనంపై ప్రత్యేక దృష్టి

### - ఆకస్మిక తనిఖీలులోపాలపై కలెక్టర్ అంకిత్ ఆగ్రహం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్20(మీడియా టుడే):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా కలెక్టర్ అంకిత్ టేకులపల్లి మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల బాలుర పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలు, వంటగది పరిస్థితులను పరిశీలించి భోజనం శుభ్రంగా, నాణ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వంట సరుకుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాల పరిసరాల్లో పారిశుద్ధ్యాన్ని పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు ఆరోగ్యకర వాతావరణం కల్పించాలని తెలిపారు. ఆర్వో ప్లాంట్ వినియోగంలో లేకపోవడంపై అధికారులను ప్రశ్నించి, త్రీఫేస్ విద్యుత్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. తదనంతరం సంద్యా తండాలోని ఏకలవ్య పాఠశాలను తనిఖీ చేసి, విద్యార్థులతో మాట్లాడి సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. మరుగుదొడ్లు, డైనింగ్ హాల్‌ను పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. స్టోర్‌రూమ్‌లో కూరగాయల నిల్వపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, తాజా కూరగాయల వినియోగం, ర్యాక్‌ల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో పారిశుద్ధ్యం, నాణ్యమైన ఆహారం అందించడంలో అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ అంకిత్ సూచించారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని**

**అధికారులకు ప్రభుత్వానికి సూచన**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 20 :** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం హుజురాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాడి కౌశిక్ రెడ్డి ప్రారంభించారు. రైతులు కష్టపడి పండించిన పంటకు సరైన ధర లభించేలా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ముఖ్యంగా తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకూడదని, అనవసరంగా కోతలు విధించకుండా న్యాయంగా కొనుగోళ్లు జరపాలని సూచించారు.రైతులు మార్కెట్ యార్డ్‌కు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని, తూకం, హమాలి, రవాణా మరియు చెల్లింపుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ప్రభుత్వానికి ఎమ్మెల్యే తెలిపారు.రైతు లకు ఎలాంటి అన్యాయం జరిగినా సహించబోమని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్క్‌ఫెడ్ మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు

**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ,కాగజ్‌నగర్, ఏప్రిల్ 20 (మీడియా టుడే ప్రతినిధి):**







పట్టణంలోని బీట్ మార్కెట్‌లో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మక్కలు పండిస్తున్న రైతుల కోరిక మేరకు వారికి పూర్తి మద్దతు ధర అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావులతో చర్చించి సిర్పూర్ నియోజకవర్గానికి రెండు మక్కల కొనుగోలు కేంద్రాలు మంజూరు చేయించామని తెలిపారు. అందులో భాగంగా కాగజ్‌నగర్‌లో మొదటి కేంద్రాన్ని ప్రారంభించగా, రెండో కేంద్రాన్ని కౌటాల మండలంలో త్వరలో ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.రైతులు దళారులకు తక్కువ ధరకు మక్కలు అమ్మకుండా ప్రభుత్వం ప్రకటించిన క్వింటాల్‌కు రూ. 2400 మద్దతు ధరను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు లాభపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, డీసీఓ మోహన్, వ్యవసాయ అధికారులు రామకృష్ణ, నాగరాజు, గిరీషన్, కార్తీష్, ప్రేమలత, పీఏసీఎస్ కార్యదర్శి సతీష్ గౌడ్, ఏఈఓలు రేష్మిత, సృజన, జ్ఞానేశ్వర్, విశాల్, శ్రీనివాస్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

## హక్ ఐ కేర్ ఆప్టికల్ విజన్ సెంటర్ ప్రారంభోత్సవం

**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, కాగజ్‌నగర్, ఏప్రిల్ 20 (మీడియా టుడే ప్రతినిధి):**




పట్టణంలోని నిఖిల్ మెడికల్ ప్రక్కన హక్ ఐ కేర్ ఆప్టికల్ & విజన్ సెంటర్‌ను మాజీ జెడ్పి చైర్మన్ కోనేరు కృష్ణారావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ అనితతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన కంటి పరీక్షలు మరియు ఆధునిక ఆప్టికల్ సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ సెంటర్‌ను ప్రారంభించామని తెలిపారు. స్థానిక ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, స్థానిక నాయకులు పాల్గొని తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆదివాసి బాలికకు ఎన్ఐటీ సీటు

### - రూ.50 వేల ప్రోత్సాహక చెక్కు అందజేసిన ఐటిడీఏ పిఓ



**భద్రాచలం,ఏప్రిల్ 20(మీడియా టుడే):** నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆదివాసి బాలిక వాగే సంధ్య పట్టుదలతో చదివి పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్ ఎన్ఐటీలో బీటెక్ సీటు సాధించడం గర్వకారణమని ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. ఆమె సాధన తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. సోమవారం ఐటిడీఏ సమావేశ మందిరంలో దుమ్ముగూడెం మండలం పేరాయిగూడెం గ్రామానికి చెందిన సంధ్యకు అభినందనలు తెలిపారు. బీటెక్ చదువుకు ప్రోత్సాహంగా ఐటిడీఏ ద్వారా రూ. 50 వేల చెక్కును ఆమె తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ, సంధ్య తన ప్రతిభతో క్రింది తరగతి విద్యార్థులకు మార్గదర్శకురాలిగా నిలవాలని సూచించారు. చదువుతో పాటు కుటుంబంపై ఆర్థిక భారం తగ్గించేలా ప్రయత్నాలు చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ జడ్పిటిసి స్థానాలను ఎస్టీలకు కేటాయించాలి

### బిఆర్ఎస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సందీప్ నాయక్




**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 20)**

రానున్న ఎంపీపీ జడ్పిటిసి రిజర్వేషన్ కేటాయింపుల్లో గరిడేపల్లి మండలానికి ఎంపీపీ జడ్పిటిసి స్థానాలను ఎస్టీ రిజర్వుడు కేటాయిం చాలని బిఆర్ఎస్ మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు సందీప్ నాయక్ అన్నారు గరిడేపల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గరిడేపల్లి మండలం ఏర్పడినప్పటి నుంచి ఎంపీపీ జడ్పిటిసి స్థానాలను ఇప్పటిదాకా ఎస్టీలకు కేటాయించలేదని రానున్న ఎంపిటిసి జడ్పిటిసి ఎలక్షన్లు ఈ రెండు స్థానాలను ఎస్టీలకు కేటాయించాలని వారు అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎంపీపీ జడ్పిటిసి ఎలక్షన్ ఈసారి గరిడేపల్లి మండలానికి గిరిజనుల కేటాయించాలని కోరారు మండలంలో ఉన్న ఎస్సీ బీసీ అన్ని సామాజిక వర్గాల వారు ఈ పదవుల పొందినారు అని కేవలం గిరిజనులు మాత్రమే ఎంపీపీ జడ్పిటిసి పదవులను రిజర్వేషన్ రాక ఇప్పటిదాకా అనుభవించలేకపోయారని కనీసం ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ కేటాయింపుల్లో జడ్పిటిసి ఎంపీపీ రిజర్వేషన్ ఎస్టీలకు కేటాయించి గిరిజనులకు తగిన న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు మలి దశ ఉద్యమకారులు గుగులోతు నీలా హేమ్లా నాయక్ బాలు నాయక్ నరేందర్ నాయక్ రవీందర్ నాయక్ రామన్ నాయక్ నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వెలిదండ గ్రామంలో మిగిలిన రహదారి పనులు పూర్తి

### - మంత్రి స్పందనతో 15 రోజుల్లోనే పూర్తి

**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 20 )**



గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామ పరిధిలో, కీతవారిగూడెం నుండి మునగాల వరకు నూతనంగా నిర్మించిన రహదారిలో వెలిదండ వద్ద ఉన్న బ్రిడ్జ్ సమీపంలో కొంత భాగం రహదారి మిగిలి ఉండేది. ఈ సమస్యను ఇటీవల హుజూర్నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య గౌడ్, అభివృద్ధి ప్రదాత నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి నాలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం రూపంలో సమర్పించారు. ఈ విషయంపై మంత్రి వెంటనే స్పందించి సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో, కేవలం 15 రోజుల వ్యవధిలోనే మిగిలిన రహదారి పనులు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా వెలిదండ గ్రామ ప్రజలు మంత్రి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మున్సిపల్ కో ఆప్షన్ పదవికి నామినేషన్ దాఖలు చేసిన ఆర్కే శ్రీనివాస్

**మీడియా టుడే గజ్వేల్ ఏప్రిల్ 20**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కో ఆప్షన్ పదవికి నామినేషన్ దాఖలు చేసిన మాజీ కౌన్సిలర్ కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ ఆర్కే శ్రీనివాస్ సోమవారం గజ్వేల్ లో ఆర్కే శ్రీనివాస్ మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించని ఆశాభావం వ్యక్తం చేస్తూ గతంలో వార్డ్ మెంబర్ గా,కౌన్సిలర్ గా పని చేసిన అనుభవం ఉందని బి ఆర్ ఎస్ పార్టీ కోసం ఎల్లవేళల పని చేస్తూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజల్లో ఉంటామని బిఆర్ఎస్ అధిష్టానం కూడా మాకు అండగా ఉందని కో ఆప్షన్ పదవి వస్తే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని అన్నారు.

## కలెక్టరేట్‌లో సెంట్రల్ రికార్డ్ రూమ్ ప్రారంభం

### - రికార్డుల భద్రత, డిజిటలైజేషన్‌తో పారదర్శకత పెంపు

### - కలెక్టర్ అంకిత్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్20(మీడియా టుడే):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన "సెంట్రల్ రికార్డ్ రూమ్"ను జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా కలెక్టరేట్‌కు సంబంధించిన పాత రికార్డులను ఒకే చోట భద్రపరచడం, ప్రక్షాళన చేయడం, అలాగే డిజిటల్ రూపంలో సంరక్షించే సదుపాయాలు కల్పించబడ్డాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డుల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేయడం, అవసరమైన పత్రాలను వేగంగా అందుబాటులోకి తేవడం, పాత రికార్డుల భద్రతను నిర్ధారించడం ఈ సెంట్రల్ రికార్డ్ రూమ్ ఏర్పాటు ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. డిజిటలైజేషన్ ద్వారా రికార్డులను సులభంగా గుర్తించి వినియోగించుకునేలా ఆధునిక సాంకేతిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రికార్డుల డిజిటలైజేషన్ వల్ల సమయం, శ్రమ ఆదా కావడంతో పాటు భవిష్యత్‌లో ఈ-ఆఫీస్ విధానాల అమలుకు ఇది కీలకంగా దోహదపడుతుందని కలెక్టర్ అంకిత్ పేర్కొన్నారు. ప్రభుత్వ సేవల్లో పారదర్శకత పెంపుకు ఈ చర్యలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ, ఎలక్షన్ సూపరింటెండెంట్ రంగ ప్రసాద్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీపీ జడ్పిటిసి స్థానాలను ఎస్టీలకు కేటాయించాలి

### బిఆర్ఎస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సందీప్ నాయక్

**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 20)**

రానున్న ఎంపీపీ జడ్పిటిసి రిజర్వేషన్ కేటాయింపుల్లో గరిడేపల్లి మండలానికి ఎంపీపీ జడ్పిటిసి స్థానాలను ఎస్టీ రిజర్వుడు కేటాయించాలని బిఆర్ఎస్ మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు సందీప్ నాయక్ అన్నారు గరిడేపల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గరిడేపల్లి మండలం ఏర్పడినప్పటి నుంచి ఎంపీపీ జడ్పిటిసి స్థానాలను ఇప్పటిదాకా ఎస్టీలకు కేటాయించలేదని రానున్న ఎంపిటిసి జడ్పిటిసి ఎలక్షన్లు ఈ రెండు స్థానాలను ఎస్టీలకు కేటాయించాలని వారు అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎంపీపీ జడ్పిటిసి ఎలక్షన్ ఈసారి గరిడేపల్లి మండలానికి గిరిజనుల కేటాయించాలని కోరారు మండలంలో ఉన్న ఎస్సీ బీసీ అన్ని సామాజిక వర్గాల వారు ఈ పదవుల పొందినారు అని కేవలం గిరిజనులు మాత్రమే ఎంపీపీ జడ్పిటిసి పదవులను రిజర్వేషన్ రాక ఇప్పటిదాకా అనుభవించలేకపోయారని కనీసం ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ కేటాయింపుల్లో జడ్పిటిసి ఎంపీపీ రిజర్వేషన్ ఎస్టీలకు కేటాయించి గిరిజనులకు తగిన న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు మలి దశ ఉద్యమకారులు గుగులోతు నీలా హేమ్లా నాయక్ బాలు నాయక్ నరేందర్ నాయక్ రవీందర్ నాయక్ రామన్ నాయక్ నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## సోమ కిరణ్‌కు ఉస్మానియా యూనివర్సిటీ నుండి పీహెచ్‌డీ డాక్టరేట్

### - లైబ్రరీ సైన్స్‌లో "టీచర్ లైబ్రేరియన్షిప్"పై పరిశోధనకు గౌరవం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్20(మీడియా టుడే):** హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగం నుండి సోమ కిరణ్ కుమార్‌కు పీహెచ్‌డీ డాక్టరేట్ అవార్డు లభించింది. »»Teacher Librarianship: A State of the Art Studyµµ అనే అంశంపై ఆయన చేసిన పరిశోధనకు గాను ఈ గౌరవాన్ని యూనివర్సిటీ ప్రదానం చేసినట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారి వెల్లడించారు. ఈ పరిశోధనను డాక్టర్ ఆర్‌కే పవన్ కుమార్,డాక్టర్ ఏఎస్ చక్రవర్తి పర్యవేక్షణలో పూర్తి చేశారు. జేఆర్ఎఫ్ అనంతరం తన పరిశోధనకు సహకరించిన విభాగాధిపతి డాక్టర్ వివేకవర్ధన్‌తో పాటు డాక్టర్ ఎస్. యాదగిరి, డాక్టర్ అచల మునిగల్, డాక్టర్ చేగోని రవికుమార్, డాక్టర్ భారతి,విభాగ అధ్యాపకులు, పరిశోధకులకు సోమ కిరణ్ కృతజ్ఞతలు తెలిపారు. తన అధ్యయనంలో తెలంగాణ రాష్ట్రంలోని అంతర్జాతీయ ఖ-12 పాఠశాలల్లో టీచర్ లైబ్రేరియన్ల అవసరం, వారి సేవలు, గ్రంథాలయ మౌలిక సదుపాయాలు, విద్యార్థులు ,అధ్యాపకుల వినియోగంపై సమగ్ర విశ్లేషణ చేశారు. ఈ పాఠశాలల్లో గ్రంథాలయ అభివృద్ధికి పలు సూచనలు కూడా ప్రతిపాదించారు. వరంగల్‌కు చెందిన సోమ కిరణ్ తన తల్లిదండ్రులు,కుటుంబ సభ్యుల ప్రోత్సాహాన్ని మరువలేనిదిగా పేర్కొంటూ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# గిరిజన దర్బార్‌లో అర్జీల వెల్లువ

### - సమస్యల పరిష్కారానికి ఐటిడీఏ చర్యలు

**భద్రాచలం,ఏప్రిల్ 20(మీడియా టుడే):**



గిరిజన దర్బార్‌కు వచ్చిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ఐటిడీఏ యూనిట్ అధికారులు కృషి చేయాలని ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచించారు. సోమవారం ఐటిడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ గ్రామాల నుంచి వచ్చిన గిరిజనుల అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులకు పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోడు భూములు, భూ సమస్యలు, స్వయం ఉపాధి రుణాలు, రైతుబంధు ప్రయోజనాలు, జీవనోపాధి కోసం ఆర్థిక సహాయం, దీర్ఘకాలిక రోగాల వైద్యం, ట్రైకార్ రుణాలు, గిరి వికాసం కింద సోలార్ కనెక్షన్లు, పై చదువులకు ఆర్థిక సహాయం, వ్యవసాయ బోర్ మోటార్ల కోసం అనేక అర్జీలు వచ్చినట్లు తెలిపారు. అలాగే కమలాపూర్, గౌరారం, లింగగూడెం, సత్యనారాయణపురం గ్రామాల నుంచి ప్రత్యేక సమస్యలపై దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. గిరిజన దర్బార్‌లో వచ్చిన అన్ని అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, అర్హులైన కుటుంబాలకు విడతల వారీగా సంక్షేమ పథకాలు అందించే చర్యలు తీసుకుంటామని పీఓ రాహుల్ తెలిపారు.

## మహాత్మ బసవేశ్వరుడి బోధనలు స్ఫూర్తిదాయకం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### బీరంగూడలో ఘనంగా మహాత్మా బసవేశ్వరుడి 893వ జయంతి వేడుకలు




**రామచంద్రాపురం / పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 20 :** సమాజంలో అంటరానితనం, వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన మహోన్నత వ్యక్తి మహాత్మా బసవేశ్వరుడని, ఆయన సూచించిన విధానం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మహాత్మ బసవేశ్వరుడి 893వ జయంతిని పురస్కరించుకొని.. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని బీరంగూడ చౌరస్తాలో గల అశ్వారుడ బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 12వ శతాబ్దంలోనే కులం మతం వర్ణ వివక్షత లేని సమాజం కోసం అనుభవ మంటపాన్ని ఏర్పాటు చేసి, అన్ని మతాలు ఒక్కటేనని, మనుషులందరూ సమానమేనని చాటిచెప్పిన గొప్ప అభ్యుదయ వాది బసవేశ్వరుడని కొనియాడారు. భవిష్యత్ తరాలకు ఆయన స్ఫూర్తిని అందించాలన్న లక్ష్యంతో.. తెలంగాణా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ట్యాంకు బండ్ పైన బసవేశ్వరుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, అదే స్ఫూర్తితో బీరంగూడలో 12 అడుగుల అశ్వారుడ బసవేశ్వరుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. కాయమే (శరీరం) కైలాసమని చాటి శ్రమ జీవులకు అత్యంత గౌరవం తీసుకువచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం నియోజకవర్గం అధ్యక్షులు జగదీష్, సమాజం ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ ఎల్లమ్మ పోచమ్మ ఆలయ నిర్మాణానికి రూ. 2 లక్షల రూపాయలు విరాళం

### అందజేసిన పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

**పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 20 :**



జెపి కాలనీ డివిజన్ పరిధిలోని సాయి గణేష్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఎల్లమ్మ పోచమ్మ తల్లి అమ్మవార్ల ఆలయ నిర్మాణానికి పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ రూ 2 లక్షలు విరాళం అందజేశారు. నందన్ రతన్ ఫ్రైడ్ కాలనీ వాసి వెంకటరమణ తన వంతు సాయంగా రూ. 50 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ సాయి గణేష్ నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ తల్లి అమ్మవార్ల ఆలయ నిర్మాణానికి తనవంతు సాయంగా 2 లక్షల రూపాయల విరాళం ఇచ్చామన్నారు. డివిజన్ పరిధిలో ఎన్నో ఆలయాల నిర్మాణాలకు విరాళం అందజేశామన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావన కలిగి దేవాలయాల నిర్మాణం కొరకు ముందుకు రావాలని మెట్టు కుమార్ యాదవ్ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ రాంరెడ్డి గౌరెడ్డి,వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, జనరల్ సెక్రెటరీ నాగం శ్రీధర్, జాయింట్ సెక్రెటరీ కాటం నరేష్ గౌడ్, కోశాధికారి నాగార్జున రెడ్డి, సునీల్ కోడలి బండ్లగూడ టౌన్ ప్రెసిడెంట్ భరత్, వార్డ్ కమిటీ మెంబర్ నవీన్ రెడ్డి BSP శంకర్, రవీంద్ర చారి గొల్ల కృష్ణ యాదవ్, మెట్టు ఎల్లేష్, కార్ రాజు, అజ్మత్ అజ్జు, కళ్యాణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే

మంగళవారం, ఏప్రిల్ 21, 2026

# అభ్యుదయవాది బసవేశ్వరుడు

## ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి



**రామచంద్రాపురం / పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 20 :**
అభ్యుదయవాది బసవేశ్వరుడని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. జగద్గురు బసవేశ్వరుని 893 వ జయంతి సందర్భంగా బీరంగూడ కామన్ వద్ద బసవేశ్వరుని విగ్రహానికి పూల పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని కుల వ్యవస్థను, వర్ణ భేదాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన గొప్ప అభ్యుదయవాది మహాత్మా బసవేశ్వరుడ ్న్నారు. ఆయన గొప్ప సామాజిక విప్లవకారుడు, తత్వవేత్త రాజనీతిజ్ఞుడు, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి, "లింగం" ద్వారా సమానత్వాన్ని చాటిన గొప్ప సంస్కర్త బసవేశ్వర స్వామి అన్నారు. హైందవ మతాన్ని సంస్కరించిన ప్రముఖులలో బసవేశ్వరుడు ఒకరని అన్నారు. మహిళలకు కూడా పురుషులతో సమానంగా సామాజిక మరియు మతపరమైన హక్కులు ఉండాలని పోరాడీ, లింగాయత ధర్మాన్ని స్థాపించిన గొప్ప వ్యక్తి బసవేశ్వరుడు వివరించారు. 12వ శతాబ్దంలోనే కుల రహిత సమాజం కోసం కృషి చేయడంతో పాటు ఆచరణలో అమలు చేసిన మహోన్నత వ్యక్తి ఆయన అన్నారు. అందరం సమానమేనని సుమారు గత ఎనిమిది వందల సంవత్సరాల క్రితమే చాటి చెప్పారని అన్నారు. అందుకనే బసవేశ్వరుడిని బసవన్న, బసవుడు, విశ్వగురు అని పిలుస్తామన్నారు. పనే దైవం, ఏ పనీ తక్కువ కాదని, సోమరితనం వీడి, కష్టపడి పని చేయాలని, అలాగే సొంత శ్రమతో సంపాదించిన దానితోనే జీవనం సాగించారన్నారు. అంతేకాకుండా సంపాదించిన దానిలో కొంత భాగాన్ని సమాజ సేవకు, పేదలకు ఖర్చు చేయాలన్నారు. ఇది దానం కాదు, అది మన బాధ్యత అని చెప్పిన గొప్ప వ్యక్తి అన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చేయాలని, కష్టపడి పని చేసిన వారే జీవితంలో పైకొస్తారని చెప్పిన ఆయన మాటలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కుల, మతాలు ఏవైనా భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉన్న దేశం మనదని, అందరూ కలిసి మెలసి ఉండాలన్న బసవేశ్వరుడి ఆశయాలను ఆచరణలో పాటిద్దాం.' అని అంజిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, బీజేపీ నాయకులు వెంకటేశం, సంఘం అధ్యక్షులు బసవేశ్వర్, తదితరులు ఉన్నారు.

# తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ అంశాలకు ప్రథమ ప్రాధాన్యత

- నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించండి - ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించవద్దు
- ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగానే భూములు సేకరించాలి
- గ్రామ కంతాల పరిధిలోని ఇండ్ల నిర్మాణ అనుమతుల్లో సాంకేతిక ఇబ్బందులు తొలగించండి
- గడ్డపోతారం పరిధిలో నూతన ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటుకు కసరత్తు
- అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి - పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- నియోజకవర్గస్థాయి ప్రభుత్వ శాఖల అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం

**పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 20 :**
ప్రజలకు అత్యంత ఆవశ్యకమైన తాగునీరు సరఫరా, నిరంతర విద్యుత్ పంపిణీ, పారిశుధ్యం అంశంలో అలసత్వం వహించవద్దని.. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పర్యవేక్షించాలని ఆయా శాఖల ఉన్నత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. సోమవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో అమీన్ పూర్, పటాన్ చెరు బల్దియా డిప్యూటీ కమిషనర్లు, ఆయా మండలాల తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ చైర్మన్లు, విద్యుత్, నీటిపారుదల, పిసిబి, జాతీయ రహదారులు, పంచాయతీరాజ్, గ్రామీణ నీటిపారుదల, జలమండలి, పరిశ్రమలు, టౌన్ ప్లానింగ్ శాఖల అధికారులతో వివిధ అంశాలపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవికాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు, నిర్దేశించిన సమయంలో తాగునీరు పంపిణీ చేయాలని సూచించారు. లో వోల్టేజి సమస్యలు తలెత్తకుండా విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా నూతన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఐదు మున్సిపాలిటీలకు మంజూరైన 75 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు అతి త్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. జిహెచ్ఎంసి పరిధిలోని 9 డివిజన్ల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని సూచించారు. నూతన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వంతో చర్చించి మరిన్ని నిధులు కేటాయించబోతున్నట్లు తెలిపారు. అమీన్పూర్ పరిధిలో 23 కోట్ల రూపాయలతో 55 పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. నూతన కాలనీలకు సైతం మంచినీటిని పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని జలమండలి జిఎం శ్రీనివాస్ కు సూచించారు. నూతన పైపులైన్ల ఏర్పాటు కోసం నిధులు కేటాయించాలని ఇప్పటికే జలమండలి ఎండి అశోక్ రెడ్డికి సైతం విన్నవించడం జరిగిందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మంచినీటి పంపిణీ అంశంలో జాప్యం జరగకూడదని ఆదేశించారు. బల్దియా పరిధిలోని పార్కుల సుందరీకరణ కోసం 10 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని సంబంధిత అధికారులు తెలిపారు. అభివృద్ధి పనుల అంశంలో విద్యుత్, జలమండలి, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శరవేగంగా జరుగుతున్న పట్టణీకరణ మూలంగా ప్రభుత్వ భూముల లభ్యత అత్యంత ఆవశ్యకమని.. ప్రజా ప్రతినిధులు, ప్రజల



అభిప్రాయాలకు అనుగుణంగానే ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములను పరిశ్రమలకు కేటాయించాలని రెవెన్యూ అధికారులను ఎమ్మెల్యేను కోరారు. ఇందుకు భిన్నంగా పరిశ్రమల పేరుతో ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్, పరిశ్రమలకు కేటాయిస్తే ప్రజా ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. జిన్నారం మున్సిపల్ పరిధిలోని నల్తూరులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు కొనసాగుతున్నాయని.. అతి త్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని 993 సర్వే నెంబర్ లో నవోదయ పాఠశాల ఏర్పాటు కోసం భూమి కేటాయింపు జరిగిందని, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు భూమి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. ఇదే సర్వే నంబర్ లో ఎస్టిపి కోసం కేటాయించిన 10 ఎకరాల భూమిని ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా రద్దు చేయాలని కలెక్టర్ ని కోరనున్నట్లు తెలిపారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని అయ్యమ్మ చెరువు కాలుష్య సమస్య శాశ్వత పరిష్కారం కోసం ఎస్ టి పి ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. మున్సిపాలిటీ, జిహెచ్ఎంసి పరిధిలో విలీనమైన గ్రామాలలోని గ్రామ కంఠాల పరిధిలో ఇళ్ల అనుమతుల కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు. ఈ అంశంలో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కలిసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించకూడదని.. నిధుల కొరత ఉంటే తనను నేరుగా సంప్రదించాలని కోరారు. పటాన్ చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

# ఖానాపూర్ మండలం అయోధ్య నగర్‌లో చలివేంద్రం ప్రారంభం

## వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక ఏర్పాట్లు...




వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 29, మీడియా టుడే .
ఖానాపూర్ మండలం అయోధ్య నగర్ గ్రామపంచాయతీ పరిధిలో తీవ్ర ఎండల నేపథ్యంలో గ్రామ ప్రజలు, ప్రయాణికులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవి కాలంలో నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని ఈ చర్య తీసుకోవడం విశేషంగా నిలిచింది.

**సర్పంచ్ చేతుల మీదుగా ప్రారంభం**

ఈ చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ కూస విమల లింగమూర్తి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమం సాదాసీదాగా జరిగినప్పటికీ, గ్రామస్థులలో మంచి స్పందన కనిపించింది.

**ప్రజల సమక్షంలో నిర్వహణ**

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి రాకేష్, ఏఎన్ఎమ్ విజయరాణి, అంగన్వాడీ టీచర్ జ్వలిత తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**ఉపయోగంపై సర్పంచ్ సూచనలు**

ఈ సందర్భంగా సర్పంచ్ కూస విమల లింగమూర్తి మాట్లాడుతూ, మండుతున్న ఎండల సమయంలో గ్రామ ప్రజలు మరియు రహదారి ప్రయాణికులకు చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**స్మారకంగా ఏర్పాటు చేసిన చలివేంద్రం**

తన మామ కూస ఉపేందర్ రెడ్డి జ్ఞాపకార్థంగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ వెల్లడించారు. ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

**ప్రజలకు పిలుపు**

ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో గ్రామస్తులు, ప్రయాణికులు ఈచలివేంద్రాన్ని వినియోగించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని నిర్వాహకులు సూచించారు.

# బీరంగూడలో ఘనంగా శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలు

## బసవేశ్వర బోధనలు యువతకు మార్గదర్శకం: కాట శ్రీనివాస్ గౌడ్



**పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 20 :**
శ్రీ బసవేశ్వర జయంతి సందర్భంగా బీరంగూడ కమాన్ వద్ద మహాత్మ శ్రీ బసవేశ్వర విగ్రహానికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ బసవేశ్వరుడు సమాజంలో సమానత్వం, న్యాయం, మానవతా విలువలను స్థాపించడానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన బోధనలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని శ్రీ బసవేశ్వరుని స్మరించుకున్నారు.

# లైటింగ్ సమస్య పరిష్కరిస్తా

## ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి



**పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 20 :**
ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని పోచారం సన్ రైస్ విల్లాకు వెళ్లే దారిలో లైటింగ్ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. సోమవారం సన్ విల్లాలో వినాయక విగ్రహా ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగణనాథుడి కృపతో అందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ప్రార్థించిన్నట్లు తెలిపారు. విఘ్నాలను తొలగించి, సకల శుభాలను ప్రసాదించే ఆ గజాననుని కృపాకటాక్షాలు మనందరిపై ఉండాలని కోరుకున్నారు. కాలనీ వాసులు లైటింగ్ ఏర్పాటు చేయాలనీ కోరగా.. మున్సిపాలిటీ కమిషనర్ తో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, బీజేపీ నాయకులు హర్ష, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ గురువు మహాత్మా బసవేశ్వరుడు



**అమీన్ పూర్ / పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 20 :**
విశ్వగురు మహాత్మా బసవేశ్వరుడి 893వ జయంతి సందర్భంగా.. బీరంగూడ చౌరస్తాలో గల మహాత్మ బసవేశ్వరుడి కాంస్య విగ్రహానికి అమీన్ పూర్ మాజీ వైస్ చైర్మన్ మందార నర్సింహ గౌడ్ అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వ శతాబ్దంలో సామాజిక సంస్కర్తగా వెలుగొందిన మహాత్మా బసవేశ్వరుడు స్థాపించిన "అనుభవ మంటపం" ప్రపంచంలోనే తొలి ప్రజాస్వామ్య వేదికగా గుర్తింపు పొందిందని తెలిపారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకమని తెలిపారు. హాజరైన వీరశైవ లింగాయత్ సమాజం ప్రతినిధులు పాల్గొన్నారు.

# గీతంలో ఎన్‌సీసీపై అవగాహన



**పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 20 :**
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని క్రీడలు, ఎన్.సీ.సీ. డైరెక్టరేట్ ఆధ్వర్యంలో, నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్.సీ.సీ) క్యాడెట్లకు సోమవారం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్.సీ.సీ.లోని పరిధి, శిక్షణ, అవకాశాల గురించి ఈ కార్యక్రమంలో పరిచయం చేశారు. ఈ సమావేశంలో, వార్షిక శిక్షణా శిబిరం (ఏటీసీ), గణతంత్ర దినోత్సవ శిబిరం (ఆర్డీసీ) తల్ సైనిక్ శిబిరం (టీఎస్సీ) ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ (ఈబీఎస్బీ) శిబిరంతో సహా వివిధ శిబిరాల ప్రాముఖ్యతను ఎన్.సీ.సీ. అధికారి, సీనియర్ క్యాడెట్లు వివరించారు. ప్రజెంటేషన్లు, వీడియోల ద్వారా, క్యాడెట్లకు మ్యాప్ రీడింగ్, దిక్సూచి వినియోగం, దూరాన్ని అంచనా వేయడం, క్షేత్ర సంకేతాలు, నిర్ధారిత సమయంలో టెంట్లు వేయడం, డ్రిల్, శారీరక శిక్షణ, ఆయుధ నిర్వహణ, సాంస్కృతిక మార్పిడి, జాతీయ స్థాయి పోటీలు వంటి కార్యకలాపాలను పరిచయం చేశారు. క్రమశిక్షణ, నాయకత్వం, జట్టు స్ఫూర్తి, జాతీయ భావనను పెంపొందించడంలో ఈ శిబిరాల పాత్రను ఈ సందర్భంగా ప్రముఖంగా తెలియజేశారు. ఎన్.సీ.సీ. శిక్షణ కేవలం సాధారణ డ్రిల్స్ కు మాత్రమే పరిమితం కాదని, బాధ్యతాయుతమై

# సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌కు వినతి



**మందమర్రి / మీడియా టుడే,ఏప్రిల్ 20 2026:** సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల న్యాయ పరమైన సమస్యలు పరిష్కరించాలని వెంటనే విధులకు తీసుకో వాలని సోమవారం సిఐటి యు రాష్ట్ర అధ్యక్షుడు దూలంశ్రీనివాస్ ధ్వర్యంలో మంచిర్యాల కలెక్టరేట్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల విషయంలో అధికారులు చూపిస్తున్న నిర్లక్ష్యాని కలెక్టర్ కి వివరించగా వారు సానుకూలంగా స్పందించి అధికారితో మాట్లాడతానని హామీ ఇచ్చారు. గత 12 సం"రాలుగా పనిచేస్తున్న 220 కుటుంబాల పొట్టలు కొట్టడంలో వెనుకాడని అధికారులు రాబోయే రోజుల్లో ఇంకా ఎలాంటి పరిణామాలు చేస్తారని సందేహాలు, అనుమానాలు కూడా రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించి, కార్మికులందరినీ యధావిధిగా పాత పద్ధతిలో విధుల్లోకి తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియుగా డిమాండ్ చేస్తున్నాం అన్నారు. లేనియెడల పోరాటాన్ని తీవ్ర రూపంలో ముందుకు తీసుక పోతామని,

దానికి సింగరేణి అధికారులు అలాగే చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్మిక శాఖ మంత్రి పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం సిఐటియు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చర్యలు

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ వారోత్సవాలను**

**ముస్తాబాద్ కేజీబీవీలో ప్రారంభించిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్: మీడియా టుడే , ఏప్రిల్ 20**

విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సంక్షేమ వారోత్సవాలను ముస్తాబాద్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో కిచెన్ అండ్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కలిసి సోమవారం ప్రారంభించారు. కిచెన్, డైనింగ్ హాల్ ఆవరణ, ఫ్రీజర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు సంక్షేమ వారోత్సవాలను నిర్వహిస్తుందని తెలిపారు. విద్య శాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వద్ద నిర్వహిస్తున్నారని, విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళు న్నారని వివరించారు. ఇప్పటికే డైట్ చార్జీలు 40 శాతం పెంచామని, కాస్మొటిక్ ఛార్జీలు 200 శాతం పెంచామని గుర్తు చేశారు. మెనూ చార్ట్ ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నా మని వెల్లడించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ తదితర వసతులు ప్రజా ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. విద్యార్థులు మంచిగా చదివి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని ఆకాంక్షించారు. త్వరలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, పాఠశాల విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందుబాటులోకి రానుందని వెల్లడించారు.

**ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలి**

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ వారాన్ని నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాలు, హాస్టళ్లకు ప్రత్యేక అధికారులుగా మండల, జిల్లా అధికారులను ఇప్పటికే నియమించామని, వారు రోజు తమ పరిధిలోని విద్యాలయాల్లో మధ్యాహ్న భోజనం చేసి, పరిసరాలు పరిశీలించి.. నివేదిక అందిస్తున్నారని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఇప్పటికే పారిశుధ్య పనులు, ఆరోగ్య వారోత్సవాలు నిర్వహించామని, అరైవ్.. అలైవ్ కార్యక్రమాలు, రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించామని, డ్రైవర్లకు కంటి పరీక్షలు, సీపీఆర్, ప్రాథమిక చికిత్స పై అవగాహన, శిక్షణ ఇప్పించామని తెలిపారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, వసతి గృహాలలో వంటగది, పారిశుధ్యం, మరమ్మతు పనులు చేపడుతామని విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించాలని, స్కిల్ డెవలప్మెంట్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యా యులతో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో కూరగాయలు, పండ్లు స్వచ్ఛంగా ఉండేలా .. పోషక విలువలు ఉండేలా ఫ్రీజర్లు అందించామని తెలిపారు.విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపు ఇచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రాఘవేందర్, తహసీల్దార్ ఫరూఖ్, ఎంపీడీవో లచ్చాలు, విద్యాలయం ప్రత్యేక అధికారి, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, జీసీడీఓ పద్మజ, సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అధికారం శాశ్వతం కాదు అభివృద్ధే శాశ్వతం

**-కేసీఆర్ పాలనను ప్రజలు బలంగా కోరుకుంటున్నారు.**

**బీఆర్ఎస్ శ్రేణుల జోలికి వస్తే సహించేది లేదు: నామ**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం నగరంలోని మమత మెడికల్ కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. అధికారం శాశ్వతం కాదని, అభివృద్ధే శాశ్వతమని నామ పేర్కొన్నారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేసిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఆయన పాలనలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రూ.50 వేల కోట్ల అభివృద్ధి జరిగిందని తెలిపారు. పదేళ్ల కాలంలో విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. జిల్లా ప్రజలు, రాష్ట్ర ప్రజలు కేసీఆర్‌కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.మాజీ మంత్రి హరీష్ రావు మంత్రిగా ఉన్న సమయంలో ఖమ్మంకు ఒక మెడికల్ కాలేజీ, భద్రాద్రి కొత్తగూడెంకు మరో మెడికల్ కాలేజీ మంజూరు చేయించారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ హయాంలో మంజూరు చేసి పూర్తి చేసిన ఆసుపత్రులను ఇప్పుడు రెండు సంవత్సరాల తర్వాత ప్రారంభించి, కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని తమ గొప్పతనంగా చెప్పుకోవడం తగదని విమర్శించారు. ఎవరేం చేస్తున్నారో ప్రజలకు తెలుసని అన్నారు.రైతుల సమస్యలపై స్పందిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో రైతులు, పల్లెలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని చెప్పారు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు.బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే సహించబోమని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, అలాంటి వ్యాఖ్యలను అడ్డుకోలేకపోయిన తెలంగాణ బీజేపీ, కాంగ్రెస్ ఎంపీల వైఖరిని విమర్శించారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో పార్లమెంట్‌లో తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడిన వారిని నిలదీసి సభను స్తంభింపజేసిన సందర్భాలను గుర్తుచేశారు.తెలంగాణ రాష్ట్ర బిల్లుకు తొలి వాయిస్ ఓటు వేసిన సందర్భంలో, నాడు లోక్‌సభలో ఉన్న కేసీఆర్ సాక్షిగా ఉన్నారని గుర్తు చేశారు.రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలు గెలిపించి కేసీఆర్‌కు బహుమతిగా ఇస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, గట్టు రామచంద్రరావు, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, దిండిగాల రాజేందర్, బొమ్మెర రామూర్తి, బానోతు మంజుల, షేక్ మక్బూల్ , ఆర్ జే సీ కృష్ణ, ఖమర్, పగడాల నాగరాజు, కర్నాటి కృష్ణ, బచ్చు విజయ్ కుమార్, వీరు నాయక్, ఉప్పల వెంకట రమణ, బిచ్చాల తిరుమలరావు సహ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఖమ్మం టిడిపి కార్యాలయంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినం సందర్భంగా, ఖమ్మం జిల్లా టిడిపి నేతలు పార్టీ కార్యాలయం వద్ద గల రామాలయ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించి నారా చంద్రబాబు కి 76 వ జన్మదిన సందర్భంగా 76 కేజీల కేక్ ని కట్ చేసి స్వీట్లు పంచుకొని బాణసంచా పేల్చుతూ అభిమానులు ఒకరికొకరు అభిమాని నాయకుడు బాబు కోసం శుభాకాంక్షలు తెలుపుకున్నారు, తదుపరి కార్యక్రమంలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు-బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు అది ముగించుకొని, కార్యాలయంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో హడ్ హాక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్, కొండబాల కర్ణాకర్, వనమా వాసు, మల్లెంపాటి అప్పారావు, వాసిరెడ్డి భాస్కరరావు, చుండూరు రాజరాజేశ్వరి, మేకల సత్యవతి, నాగార్జున శ్రీనివాస్, మందడపు సుధాకర్, ప్యారిస్ వెంకన్న, మీగడ రామారావు, నల్లమాస మల్లయ్య, చంద్ర రవి, పాలడుగు కృష్ణ ప్రసాద్, నున్నా నవీన్, కన్నెటీ పృథ్వీ, నాగండ్ల లక్ష్మణ్, కర్నాటి సీతారాములు, గడిపుడి వెంకటేశ్వర్లు, చింతనిప్పు నాగేశ్వరరావు, రాయల కోటేశ్వరరావు, అశ్వినీ కుమార్, మందపల్లి కోటి, నల్లమల శ్రీనివాస్, పెనుగొండ ఉపేందర్, కామ అనిత, తాడిశెట్టి స్వాతి, ఝాన్సీ, లావణ్య, జైరాం, ఓర్స్ కృష్ణా, ఆత్మూరి నరేష్, భూపతి, బి రవి, ఎన్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడిలో ఘనంగా ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే.



**అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి మధు,ఏప్రిల్ 20 (మీడియా టుడే ):**

అశ్వరావుపేట మండలంలోని జమ్మిగూడెం సెక్టార్ పరిధిలో గల పాపిడిగూడెం గ్రామ అంగన్వాడి కేంద్రంలో ప్రీ స్కూల్ పిల్లల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్ ఎర్రగొర్ల ఉషారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు.పేద పిల్లల ఆలనా పాలనతో పాటు అక్షరాభ్యాసానికి మాత్రమే పరిమితమై ఉన్న అంగన్వాడి కేంద్రాలను అభివృద్ధి చేస్తూ, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్లే స్కూల్ విద్యా విధానాన్ని అందిస్తున్నారు. పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధన అందిస్తూ, వారి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా అంగన్వాడిలో అక్షరాభ్యాసం పూర్తి చేసిన ఐదేళ్ల లోపు చిన్నారులకు తల్లిదండ్రుల సమక్షంలో గ్రేడ్లు ప్రకటించి, ప్రాథమిక పాఠశాలలో ప్రవేశాలు కల్పించారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా పిల్లలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.అలాగే, పిల్లలు నేర్చుకున్న విషయాలను ఇంటి వద్ద ప్రతిరోజూ పునరావృతం చేయించే బాధ్యత తల్లిదండ్రులపై ఉందని ఉషారాణి సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు, గ్రామ పంచాయతీ సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పంజాల ఐలయ్యకు జీవిత సాఫల్య పురస్కారం



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం కు చెందిన కవి రచయిత విశ్రాంతి ఉపాధ్యాయుడు పంజాల ఐలయ్యకు జీవిత సాఫల్యపురస్కారం లభించింది. సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మారెమ్మ గుడి సమీపంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో శ్రీ హేమ స్వచ్ఛంద సంస్థ పదో వార్షికోత్సవం సందర్భంగా అవార్డుల ప్రధాన ఉత్సవం జరిగింది. విద్యారంగం సాహితీ సేవారంగంలో ప్రతిభను కనపర్చినందుగాను ఈ పురస్కారానికి ఎంపిక చేశారుఈ కార్యక్రమానికి స్వచ్ఛంద సంస్థ చైర్మన్ డాక్టర్ చలమల హైమావతి అధ్యక్షత వహించగా బీసీ జేఏసీ నాయకులు పాల్వంచ రామారావు న్యాయ సలహాదారు లాయర్ పద్మావతి కల్లపు సతీష్ కుమార్ శ్రీరామ అచ్యుత్ సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా ఐలయ్యకు జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించి ఘనంగా సత్కరించారు.

# జాతీయ నాయకులకు సన్మానం

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై ఇటీవల తెలుగుదేశం పార్టీ జాతీయ కమిటీలో స్థానం పొందిన పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు కి జాతీయ అధికార ప్రతి నిధులుగా నయమితులైన నన్నూరి నర్సిరెడ్డి తిరునగరి జోష్ణ ని శాలువాతో సత్కరించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు మందూరి సాంబశివరావు తెలుగుదేశం పార్టీ నాయకులు గుత్త సీతయ్య వడ్డెశీ.విజయ్ మహిళా నాయకురాలు చలసాని ఝాన్సీ రాణి వాసిరెడ్డి స్వాతి చెరుకూరి చలపతిరావు బానోత్ చిట్టిబాబు నాయుడు రామకోటి తదితరులు సన్మానించారు.

# లాభాల్లోనూ కార్మిక డిమాండ్లపై యాజమాన్యం నిర్లక్ష్యం

- యూనియన్ అధ్యక్షుడు గోనే రామారావు
- ఐటిసీ భద్రాచలం పేపర్ బోర్డ్స్ వద్ద ఐ ఎన్ టి యు సి నిరసన.
- నిర్విరామంగా 8 గంటల పాటు ధర్నా
- కార్మిక నినాదాలతో మార్మోగిన అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్20(మీడియా టుడే):**




భద్రాచలం పేపర్ బోర్డ్స్ (ఐటీసీ) యూనిట్ వద్ద ఐ ఎన్‌టి యుసి మిత్రపక్షాల ఆధ్వర్యంలో కార్మికులు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. 14వ LTA అమలులో యాజమాన్యం చేస్తున్న జాప్యాన్ని నిరసిస్తూ సోమవారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లే కార్డులు ప్రదర్శిస్తూ అడ్మిన్ బ్లాక్ ముందు బైఠాయించారు.ఈ నిరసనకు యూనియన్ అధ్యక్షుడు గోనే రామారావు, ప్రధాన కార్యదర్శి యారం పిచ్చి రెడ్డి నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పరిశ్రమ లాభాల్లో ఉన్నప్పటికీ కార్మికుల న్యాయమైన కోర్కెలను తీర్చడంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తోందని వారు విమర్శించారు.వేతన ఒప్పందాన్ని ఆలస్యం చేయకుండా రూ.22,000/- కన్నా తక్కువ కాకుండా పూర్తి చేయాలని, నూతన క్వార్టర్స్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని కోరారు. అలాగే రిటైర్డ్, వైద్యం, విద్య, బదిలీ, పర్మనెంట్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.పరిశ్రమ 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతి కార్మికునికి 10 గ్రాముల గోల్డ్ కాయిన్ ఇవ్వాలని కోరుతూ, యాజమాన్యం సానుకూలంగా స్పందించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ మిత్రపక్షాల నాయకులు, కార్యకర్తలు, కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గద్వాల మున్సిపాలిటీ కి ప్రింటర్ మిషన్లు అందజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి, నర్సింహులు యాదవ్

**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి ఏప్రిల్ 20**



గద్వాల పట్టణ మున్సిపాలిటీ నందు ప్రజా సేవలను దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి తుమ్మల జయలక్ష్మి నర్సింహులు యాదవ్ సోమవారం కార్యాలయం నందు బ్లాక్ అండ్ వైట్, కలర్ ప్రింటర్ మిషన్లు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ మహాత్మా బసవేశ్వర 892 జయంతి వేడుకలు

**భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**

**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20**



శ్రీ మహాత్మ బసవేశ్వర 892వ జయంతి కార్యక్రమాన్ని సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై, మహాత్మ బసవేశ్వర జీవితం, సూత్రాలు, సమానత్వం మరియు సామాజిక న్యాయం పై చేసిన కృషిని కొనియాడారు. సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి ఆయన చూపిన మార్గం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మహాత్మ బసవేశ్వర చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన ఆశయాలను కొనసాగించేందుకు కట్టుబడి పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్,బిసి సంక్షేమ అధికారి ఇందిర, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి క్రాంతి కిరణ్ బీసీ సంఘాల ప్రతినిధులు కంపాటి రాజయ్య, మాటూరి శ్రీనివాస్, రుద్రశెట్టి యుగేందర్, మాటూరి మంజుల, శివ దర్శనం, సతీష్ తదితరులు మరియు జిల్లాలోని వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదు దారుల నుండి

# 14 ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్

**తేదీ 20/04/2026నాగర్ కర్నూల్ జిల్లా.**



ఈ రోజు నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు సూచనలు చేశారు. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి వచ్చిన 14 అర్జీలలో భూమికి సంబంధించిన అర్జీలు 04, తగు న్యాయం సంబంధించిన అర్జీలు 08, భార్య భర్తల పంచాయతీ 02 ,లను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ మరియు సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని తెలియపరిచి పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవల్ని వినియోగించ కుంటూ,వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తెలియజేశారు.

# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యుల కృతజ్ఞతా సభ

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

కొత్తగా నియమితులైన కార్యవర్గ సభ్యులందరూ తుమ్మల క్యాంప్ కార్యాలయం నందు మంత్రి తుమ్మల నాగేశ్వరావు ని మర్యాదపూర్వకంగా కలిసినారు.ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులందరూ తమ కష్టానికి ప్రతిఫలంగా పదవులు వచ్చినందుకు అందరూ ఆనందంగా మంత్రి కి కృతజ్ఞత తెలియజేసినారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా వచ్చిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మీకు వచ్చిన పదవులను పైనుండి ఎవరూ రికమెండ్ చేయలేదని అలా చేస్తే సమాజానికి అరిష్టమని కొత్త తరహాలో మీ మీ డివిజన్లోని కార్యకర్తల ద్వారా, ప్రజల ద్వారా ఎంచుకొని కిందిస్థాయి నుండి మిమ్మల్ని దీపక్ ఎంచుకున్నారని ఇలా చేయడం వలన కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు డివిజన్ సమస్యల పరిష్కారానికి ఉపయోగపడతారనిఅదేవిధంగా రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు ఈ యొక్క నూతన కమిటీ కార్యవర్గ సభ్యులందరూ బాధ్యతగాపనిచేయాలని తెలియజేస్తూ ఈ యొక్క కార్యవర్గ సభ్యులందరికి శుభాకాంక్షలు తెలియజేసినారు డిసిసి ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ఆధ్వర్యంలో జరిగిన ఈ యొక్క కృతజ్ఞత సభలో దీపక్ గారు మాట్లాడుతూ ఈ యొక్క కమిటీ రూపకల్పనకు ముందు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ని కలిశానని వారి సలహా సూచనలు అడగగా మీరు పైనుండి ఎవరి రికమండేషన్లు తీసుకోవద్దని డివిజన్ స్థాయిలో ఆ యొక్క డివిజన్ నుండి కార్యకర్తల ద్వారా ప్రజా సేవకి అంకితమై ఎవరు పని చేస్తారో, సమయాన్ని కేటాయిస్తారో, నీతిగా, నిబద్ధతగా సామాజిక స్పృహ కలిగి ఉంటారో వారిని మాత్రమే కార్యవర్గ కమిటీలో ఎంచుకోమని మన మంత్రివర్యులు సూచనలు చేసినారని అదేవిధంగా ఈ యొక్క కార్యవర్గ కమిటీని నియమించానని , ఈ యొక్క కమిటీలో ఉన్న వారందరూ నిబద్ధతగా




పనిచేస్తారని నమ్మకంతోనే ప్రతి డివిజన్లో కార్పొరేటర్లది, మాజీ కార్పొరేటర్లది, సీనియర్ నాయకులు, ఆయా డివిజన్లో ఉన్న గుర్తింపు గల వ్యక్తులది సూచనలు తీసుకొని ఈ యొక్క కమిటీని పరిపూర్ణంగా చేయడం జరిగినది దీనికి అందరి మద్దతుసంపూర్ణంగా లభించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ ఈ యొక్కకొత్త కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసినారుమంత్రి తో పాటు జిల్లాకాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు నూతి సత్యనారాయణ ఖమ్మం కార్పొరేషన్ మేయర్ నీరజ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వర రావు ,, డిసిసి ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ,మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ , పాల్గొన్నారు.

# హిందూ సంఘటితం దేశానికి శ్రీరామరక్ష

**హిందూ ధర్మ రక్షణకు నడుం బిగిద్దాం - హిందువులందరూ ఏకం కావాలి**

**ఆర్ఎస్ఎస్ కరినగర్ విభాగ్ సహ సంపర్క్ ప్రముక్ కుమ్మరికుంట సుధాకర్**

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 20**

కందికట్కూరు ఉపమండల కేంద్రంలో కందికట్కూర్ ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు వటపురి నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా హిందూ సమ్మేళ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బోయిన్పల్లి ఆశ్రమం శ్రీ ముక్తానంద స్వామీజీ, ఆర్ఎస్ఎస్(రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్)ప్రధానవక్త కరినగర్ విభాగ్ సహ సంపర్క్ ప్రముక్ కుమ్మరికుంట సుధాకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ ముక్తానంద స్వామి జీ మాట్లాడుతూ హిందుత్వము మానవాళి హితం కోరే ధర్మమని, హిందువు మతతత్వవాది కాదని ఆయన చెప్పారు. మతం వేరు, ధర్మం వేరు అని పేర్కొన్నారు. హిందువుగా హిందూ ధర్మాన్ని, సంస్కృతిని తెలుసుకుని ఆచరించాలని వివరించారు. కుటుంబం నుండి పరివర్తన కొరకు మహిళలు పాటుపడాలని కోరారు. దేవాలయాలను శక్తివంతము చేయాలని అన్నారు.హిందువులు కులాల వారీగా విభజించబడడం హేయమని, హిందువులు సమైక్యంగా కలిసి జీవించాలని అన్నారు. ప్రధాన వక్తగా ఆర్ఎస్ ఎస్ కరినగర్ విభాగ్ సహ సంపర్క్ ప్రముఖ్ కుమ్మరికుంట సుధాకర్ మాట్లాడుతూ దేశంలో హిందూ సంఘటన కొరకు ఆర్ఎస్ఎస్. స్థాపన జరిగిందని చెప్పారు. హిందువులు స్వాభిమానం, దేశభక్తి,సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు .దేశభక్తి సంస్థ ఆర్ఎస్ఎస్ అని,దేశభక్తులను తయారుచేయటమే ఆర్.ఎస్.ఎస్. వందేళ్ళుగా చేస్తుందని



వివరించారు. హిందూ చైతన్యంతో దేశంలో అన్ని రంగాలు పరిపుష్టం అయ్యాయని పేర్కొన్నారు. పంచపరివర్తనతో కుటుంబంలో మార్పులు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కుటుంబ జీవన విలువలు, సామాజిక సమరసత, స్వదేశీ పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు అందరము పాటించాలని పేర్కొన్నారు.సమ్మేళనంలో విద్యార్థులచే వేయబడిన సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకట్టుకున్నవి.సామూహిక భజనలతో సమ్మేళనం ఆద్యంతం ఆనందంగా,కోలాహలంగా జరిగింది.ఈ కార్యక్రమంలో కరినగర్ జిల్లా సహ శారీరక్ ప్రముక్ ఎలిగేటి వంశీ,కరినగర్ జిల్లా పర్యావరణ ప్రముక్ బత్తిని ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీకాంత్ రెడ్డి,కోశాధికారి చల్ల సాగర్ రెడ్డి,వల్లంపట్ల గ్రామ సర్పంచ్ నేరెళ్ళ విజయ్, రంగంపేట గ్రామ సర్పంచ్ మేడిపల్లి భాస్కర్ రెడ్డి,నిర్వహణ సమితి సభ్యులు మామిడి రాములు, భూమల్ల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భూమి సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత

**జిల్లా కలెక్టర్ కె. హరిత**




**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, ఆసిఫాబాద్ ఏప్రిల్ 20 (మీడియా టుడే ప్రతినిధి):**

పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ మదర్ ఎర్త్ ఫోర్ట్నైట్ కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కె. హరిత పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా నేల సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంపొందించడం వంటి చర్యలు పర్యావరణానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు.పోస్టర్లలో నేల పరిరక్షణకు సంబంధించిన ముఖ్య అంశాలు ప్రతిబింబించాయని, పంట కవర్ల పెంపు, సేంద్రియ ఎరువుల వినియోగం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం వంటి విషయాలపై ప్రత్యేకంగా దృష్టి సారించామని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, యువతలో పర్యావరణంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ హరిత దళం రీజనల్ ప్రాజెక్ట్ అధికారి విద్యాసాగర్, జిల్లా కోఆర్డినేటర్ కటకం మధూకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొప్పునూర్ ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్ రికార్డ్స్ ను తనిఖీ చేసిన ఎంపీడీఓ రామస్వామి హాస్టల్లో వడ్డిస్తున్న ఆహారాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 20**

చిన్నంబావి :మండల పరిధిలోని కొప్పునూర్ ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్లో సంక్షేమ వారోత్సవాలలో బాగంగా సోమవారం ఉదయమే వర్కర్స్ హాస్టల్,చుట్టూ ఉన్న పరిసరాలని శుభ్రం చేశారు.అనంతరం చిన్నంబావి ఎంపీడీఓ రామస్వామి ఉదయం విద్యార్థులు టిఫిన్ చేసే వేళ హాస్టల్లో విద్యార్థుల అల్పాహారం పరిశీలించి,వాళ్ళతో కలసి తినిరుచి -శుచి పట్ల హర్షం వెలిబుచ్చారు.అనంతరం హాస్టల్ రికార్డ్స్ పరిశీలించార .విద్యార్థులగదులు, కిచెన్,స్టోరూమ్,బాత్రూమ్స్, పరిశీలించి శుభ్రత పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులతోపాటు హాస్టల్ నిర్వహణ పట్ల వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నందుకు అభినందించారు.ఈ కార్యక్రమంలో వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి,ఎంపీడీఓ రామస్వామి,కొప్పునూర్ పంచాయతీ సెక్రటరీ ,స్థానికులు ,విద్యార్థులు,వర్కర్స్ నరేష్,గోవిందు పాల్గొన్నారు.



## పాలవరం అభివృద్ధి ప్రదాత ఎన్నారై రవి సర్పంచ్

**అనంతగిరి ఏప్రిల్ 20 మీడియా టుడే-:**

పాలవరం అభివృద్ధి ప్రదాత ఎన్నారై రవి మరియు పాలవరం సర్పంచ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ రోడ్ మెయిన్ రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజ్ కాలువను ముందస్తు చర్యగా జీజదీ తో తీపించడం జరుగుతుంది.

## శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయం పునరాభివృద్ధి పనులకు భూమిపూజ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20**

జిల్లాలోని మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర ఆలయ పునరభివృద్ధి పనులకు సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.198 కోట్ల రూపాయలతో శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయం పునరుద్ధ పునరాభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కాళేశ్వరం బస్ స్టేషన్ నిర్మాణంకు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ గౌడ్, అట్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ తాహసిల్దార్ జన్మదిన వేడుకలు

**జగిత్యాల మీడియా టుడే-ఏప్రిల్ 20**



జగిత్యాల రూరల్ మండలం తహసిల్దార్ షాదాబ్ హకీం జన్మదిన వేడుకలను తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఘనంగా నిర్వహించారు.. తహసిల్దార్ కు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలపడమే కాకుండా ఆయనతో కేక్ కట్ చేయించారు.. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఆయన సోదరుడు ఎం . ఎ జాహిబ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉపాధి హామి కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల పంపిణీ



**కుల్కచర్ల,ఏప్రిల్ 20(మీడియా టుడే)**

:ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పని చేసేవారికి ఓఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.సోమవారంనాడు మండల పరిధిలోని కామునిపల్లి,బండవెల్కిచర్ల,చాపలాగూడెం ,పుట్టపహాడ్ ,ఇప్పాయిపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో శరీరండీహైడ్రేషన్ బారిన పడకుండా ఓఆర్ఎస్ తాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వెంకట్ ,ఆశా కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# మంచి పుస్తకాలు విద్యార్థులకు విజ్ఞానం, విలువలు అందిస్తాయి

**- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ - "కలికలు" పుస్తకాన్ని విడుదల చేసిన ఎమ్మెల్యే.**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్20(మీడియా టుడే):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేటలో భానుదయ సాహిత్య సంస్కృతిక సంస్థ ,మండల విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో "కలికలు" పుస్తక ఆవిష్కరణ అంకిత మహోత్సవం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాహిత్యాభిమానులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు భారీగా హాజరై సభను విజయవంతం చేశారు.కార్యక్రమం ప్రారంభంలో అతిథులను ఘనంగా సత్కరించారు. అనంతరం ముఖ్య అతిథి అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా "కలికలు" పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సాహిత్యం మనిషి ఆలోచనలను మెరుగుపరచడమే కాకుండా సమాజంలో మార్పుకు దారి తీసే శక్తిగా నిలుస్తుందని తెలిపారు. మంచి పుస్తకాలు చదవడం ద్వారా విద్యార్థులు విజ్ఞానం పొందడంతో పాటు విలువలతో కూడిన జీవన విధానాన్ని అలవరుచుకుంటారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సాహిత్య కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.పుస్తక రచయిత ప్రభాకర్రావు చార్యులు మాట్లాడుతూ, "కలికలు" పుస్తకం ద్వారా సమాజంలోని విభిన్న కోణాలను ప్రతిబింబించేందుకు ప్రయత్నించానని తెలిపారు. పాఠకులకు ఉపయోగ కరమైన ఆలోచనలు అందించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ మాట్లాడుతూ, సాహిత్యం వ్యక్తిత్వ వికాసానికి పునాది అని, విద్యార్థుల్లో పఠన అలవాటు పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని సూచించారు. ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం సాహిత్యం సమాజాన్ని సానుకూల దిశగా నడిపించే శక్తి అని అన్నారు.తదనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ, నాయకులు తుమ్మ రాంబాబు, జిల్లా జనరల్ సెక్రటరీ కోలా లక్ష్మీనారాయణ, జూపల్లి ప్రమోద్, నండ్రు రమేష్ లు రచయితను అభినందించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ ప్రిన్సిపల్ సంగీత, జిల్లా పరిషత్ ప్రధానో పాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# గద్వాలలో ఘనంగా బసవేశ్వరుని జయంతి వేడుకలు

**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి ఏప్రిల్ 20**



జోగులాంబ గద్వాల జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో బసవేశ్వరుని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్లు మాట్లాడుతూ కుల, మత, లింగ భేదాలను తీవ్రంగా వ్యతిరేకించి సమాజంలో స్త్రీలకు సమాన హక్కులు ఉండాలని నినదించిన బసవేశ్వరుని బోధనలు అనుసరణీయమని అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు అన్నారు.విశ్వగురు బసవేశ్వరుని జయంతిని పురస్కరించుకొని సోమవారం గద్వాల ఐడిఓసి వద్ద బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి అధికారులు, వీరశైవ సంఘం నేతలు పూలమాలలు వేసి పూజలు చేశారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ పాల్కురికి సోమనాథుడు బసవ పురాణం ద్వారా కర్ణాటకకు చెందిన బసవన్న జీవితాన్ని తెలుగులో ప్రసిద్ధి చేశారన్నారు.బసవన్న తన వచన సాహిత్యంతో ప్రజలందరిని కుల మతాలకతీతంగా ఏకం చేశారన్నారు.ఆయన బోధనలలోని సమదృష్టి ఎందరినో ఆకర్షించిందని, సూక్ష్మమైన తత్వం సులువుగా బోధపడేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, వీరశైవ సంఘం నేతలు,తదితరులు పాల్గొన్నారు.

# చిన్న చిన్న ఆలోచనలే పెద్ద ఆవిష్కరణలకు దారి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ.**

**-ఏప్రిల్ 25న ఖమ్మం ఐటీ హబ్లో ఇన్నోవేషన్ పంచాయత్ కార్యక్రమం.**

**-ఇన్నోవేషన్ పంచాయత్ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

చిన్న, చిన్న ఆలోచనలే పెద్ద ఆవిష్కరణలకు దారి చూపిస్తాయని అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సంబంధిత అధికారులతో ఇన్నోవేషన్ పంచాయత్ పై సమావేశమయ్యారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూతెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 25 శనివారం రోజున ఉదయం10 గంటలకు ఖమ్మం ఐటీ హబ్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఆవిష్కర్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, వ్యవస్థాపకులను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.రోజువారీ సమస్యలకు పరిష్కారాలు చూపే ఆవిష్కరణలు లేదా కొత్త ఆలోచనలు ఉన్నవారు తదుపరి దశకు తీసుకెళ్లేందుకు మార్గదర్శకత్వం అందిస్తారని చెప్పారు. ఆవిష్కర్తలు, వారికి అవసరమైన సహాయం మధ్య ఉన్న భౌగోళిక దూరాన్ని తగ్గించే ప్రత్యేక వేదికగా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. రాష్ట్ర రాజధాని వెలుపల ఉన్న ఆవిష్కర్తలకు కూడా సమానంగా వనరులు అందేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు చెప్పారు.ఈ ప్రోగ్రామ్ లో పాల్గొనేవారు నిపుణులతో నేరుగా చర్చించి, తమ ఆలోచనలు, ఆవిష్కరణలు లేదా వ్యాపార ప్రయాణానికి సంబంధించిన సందేహాలకు వ్యక్తిగత మార్గదర్శకత్వం పొందవచ్చని తెలిపారు. వ్యాపారం లేదా సాంకేతిక సవాళ్లకు తక్షణ పరిష్కారాలపై మార్గనిర్దేశం లభిస్తుందని చెప్పారు.ఆలోచన ధ్రువీకరణ (ఐడియా వలిడేషన్ ), నమూనా అభివృద్ధి (ప్రోటోటైపే డెవలప్మెంట్ ), వ్యాపార విస్తరణ (స్కాలింగ్ ) వంటి అంశాలపై నిపుణుల సలహాలు అందుతాయని తెలిపారు. అలాగే ప్రభుత్వ పథకాలు, ఇంక్యుబేషన్ సహాయం పొందేందుకు అవసరమైన కనెక్షన్లు ఈ వేదిక ద్వారా సులభతరం అవుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని శాఖలు సహకరించాలని, ప్రతి జిల్లా అధికారి, మండల స్పెషల్ అధికారి ఈ కార్యక్రమంపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఏప్రిల్ 25న ఖమ్మం ఐటీ హబ్లో జరిగే ఈ ఇన్నోవేషన్ పంచాయత్ కార్యక్రమంలో అనేక మంది మెంటర్లు పాల్గొని ఉత్పత్తులను పూర్తి చేయడం, ఉత్పత్తి పెంపు, మార్కెట్ చేరుకునే విధానాలపై మార్గనిర్దేశం చేస్తారని తెలిపారు.ఇన్నోవేషన్ అంటే కేవలం పెద్ద పెద్ద సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే కాదని, చిన్న చిన్న మార్పులు కూడా ఆవిష్కరణలే అవుతాయని చెప్పారు. కొత్త ఆలోచనలు ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని, అవసరమైన వారికి ఈ సమాచారాన్ని చేరవేయాలని అధికారులకు సూచించారు. ఆసక్తితో పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. సమాజంలో అనేక సమస్యలు ఉన్నాయని, వాటికి పరిష్కారం కనుగొనేందుకు ఇన్నోవేషన్ కీలకమని పేర్కొన్నారు.అనంతరం అదనపు కలెక్టర్లు జిల్లా అధికారులతో కలిసి ఇన్నోవేషన్ పంచాయత్ గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ పద్మశ్రీ, జిల్లా అధికారులు, తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ప్రతినిధులు అనూష, ఫర్హీన్, ఖమ్మం ఇన్నోవేటర్ వి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో మూడు గ్రామాల సర్పంచుల చేరికలు

**నిమ్మపల్లి, గొల్లపల్లి, మరిమడ్ల గ్రామ సర్పంచ్ లు, వార్డు సభ్యులు**

**కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతం పలికిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 20**




: కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామ సర్పంచ్ కమ్మరి స్వప్న నాగరాజు, గొల్లపల్లి గ్రామ మాడుగుల ఆమని శ్రీకాంత్, మరిమడ్ల గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ కోల స్వాతి శ్రీనివాస్ లు నిమ్మపల్లి గ్రామ వార్డు సభ్యులు మ్యాదరి రాఘవేందర్, దేవయ్య, పూజారి లావణ్య లింబయ్య లు, నిమ్మపల్లి అంబేద్కర్ యువజన అధ్యక్షులు తుమ్మల శ్రీనివాస్, కట్కేల నాగరాజు, మ్యాదారీ మోహన్ స్వామి, గొల్లపల్లి యాదవ సంఘం నాయకులు నూనె అంజయ్య, నూనె నడిపి అంజయ్య, నూనె చిన్న అంజయ్య, కొండి మహేందర్, యూత్ అధ్యక్షులు వెంకటేష్ లు సుమారు 200 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.. వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తున్న పథకాలు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, వేములవాడ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు..

## గోవిందపూర్లో భారీ అగ్నిప్రమాదం
## ఇల్లు పూర్తిగా దగ్ధం



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా, ఏప్రిల్ 20 (మీడియా టుడే ప్రతినిధి):** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలంలోని గోవిందపూర్ గ్రామంలో సోమవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. చన్కపూర్ గౌరుబాయి నివాస గృహం పూర్తిగా దగ్ధమై, ఇంట్లోని సామగ్రి మొత్తం కాలిపోయి భారీ నష్టం సంభవించింది.అగ్నిప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పటికే ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతైంది.ఘటనపై అధికారులు వివరాలు సేకరిస్తుండగా, బాధిత కుటుంబానికి తక్షణ సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఇళ్ల గణనపై పూర్తి అవగాహన అవసరం
### ఆసిఫాబాద్ కలెక్టర్ హరిత



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 20 (మీడియా టుడే ప్రతినిధి):** అసిఫాబాద్‌లోని జిల్లా పరిషత్ సెకండరీ బాలుర పాఠశాలలో జనాభా గణన--2027 తొలి విడత ఇళ్ల గణనపై ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హరిత హాజరై మాట్లాడుతూ, మే 11 నుంచి జిల్లాలో ఇళ్ల గణన ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రతి అంశంపై పూర్తి అవగాహనతో, ఎలాంటి పొరపాట్లు లేకుండా గణన ప్రక్రియను నిర్వహించాలని సూచించారు.హౌసింగ్ బ్లాకులపై స్పష్టమైన అవగాహన ఉండాలని, కచ్చితత్వంతో వివరాలు నమోదు చేయడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. అధికారులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం
**గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 22 ఫిర్యాదులు స్వీకరణ**

**జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 20**

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమ వారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 22 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## ఇంద్రమ్మ ఇంటి బిల్లు వెనక్కి తీసుకున్నారని మహిళ ఆరోపణ



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా, ఏప్రిల్ 20 (మీడియా టుడే ప్రతినిధి)**

కాగజ్‌నగర్ పట్టణంలోని ఇర్ఫాన్ నగర్ కాలనీకి చెందిన అస్మా బేగం ఇందిరమ్మ ఇళ్ల పథకం మూడో విడత బిల్లు వెనక్కి తీసుకున్నట్లు ఆరోపించారు.ఈ మేరకు ఆమె మాట్లాడుతూ, తనకు మంజూరైన రూ.2 లక్షల బిల్లు ఖాతాలో జమై మళ్లీ వెనక్కి వెళ్లినట్లు అధికారులు తెలిపారని పేర్కొన్నారు. గత నాలుగు నెలలుగా సంబంధిత కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఎలాంటి స్పందన లేదని వాపోయారు.తనకు రావాల్సిన ఇందిరమ్మ మూడో విడత బిల్లును మళ్లీ విడుదల చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు అస్మా బేగం తెలిపారు.

### స్వర్గీయ జావేద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన
## మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఇటీవల ప్రమాదంలో అకాలమరణం పొందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ లో కీలకనేత, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ కొరకు పనిచేసిన స్వర్గీయ మహ్మద్ జావేద్ కుటుంబ సభ్యులను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, రాష్ట్ర నాయకులు నాగుబండి రాంబాబు, రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ రాష్ట్ర ఇంచార్జి సుభాష్ యాత్రా, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బొల్లు కిషన్,లక్ష్మణ్ యాదవ్, అప్సర్ యూసఫ్ జై, కొత్తా సీతారాములు,జహంగీర్ ,లతో కలిసి జావేద్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా హనుమంతరావు గారు మాట్లాడుతూ జావేద్ అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి,ముఖ్యంగా ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీకివ్ తీరనిలోటని, జావేద్ క్రమశిక్షణ గల నాయకుడని,కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పనిచేసిన వ్యక్తని,అందరితో కలివిడిగా ఉంటూ పార్టీకి ఎనలేని సేవలు అందించిన ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.అదే విధంగా పార్టీలో వారి కుటుంబ సభ్యులకు తగిన ప్రాతినిధ్యం కల్పిస్తామని కాంగ్రెస్ అధినాయకుల ద్వారా తగు ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు ముత్రం అలీ ఖాన్,అవేజ్, కార్పొరేటర్లు మలీధు వేంకటేశ్వరరావు,లకావత్ సైదులు నాయక్,మిక్కిలినేని నరేందర్, నగర కాంగ్రెస్ నాయకులు జాకీర్ హుస్సేన్, రఫీ,కరుణాకర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్వాడ కార్యక్రమం

**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 20**

చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో అంగన్ వాడి సెంటర్లలో పోషణ పక్వాడ కార్యక్రమశీ నిర్వహించారు. హెచ్ఎం అలివేలు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.అలాగే అంగన్ వాడి టీచర్లు బి.గోవిందమ్మ కే.గోవిందమ్మ ఎల్. అరుణ ఆధ్వర్యంలో చిన్నారులు తల్లులతో కలిసి వివిధ అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులతో ఆటల రూపంలో పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు రంగురంగుల బొమ్మలు విద్య సామాగ్రితో పిల్లలకు ఆకర్షణీయంగా బోధన చేపట్టి ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లపై అవగాహన కల్పించారు తల్లులకు సమతుల్య ఆహారం గర్భిణీలు మరియు బాలింతలు తీసుకోవలసిన పోషకాహారం గురించి వివరంగా తెలియజేశారు. అదేవిధంగా పోషకాహార పదార్థాల ప్రదర్శనలు నిర్వహించి స్థానికంగా లభ్యమయ్యే ఆహారంతోనే పోషక విలువలు పొందవచ్చు అని తెలిపారు పిల్లల ఎదుగుదలలో సరైన ఆహారం పరిశుభ్రత వ్యాయామం ముఖ్యమని చెప్పారు పోషణ పక్వాడ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పోషకాహారం పై అవగాహన పెంచడం ప్రధాన లక్ష్యమని ప్రతి




తల్లి తన పిల్లల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శివలీల, శబనతో పాటు అంగన్‌వాడి సిబ్బంది, గర్భిణీలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మూడు కల్యానాలకు భద్రాచల తలంబ్రాలు అందించిన చరిత్ర రామకోటిది

**భద్రాచల కళ్యాణం తర్వాత గజ్వేల్, రాంసాగర్ బూర్గుపల్లిలో జరుగును**

**ఆనాటి నుండి ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయం**

**రామకోటి రామరాజు ప్రతి సంవత్సరం తలంబ్రాలు అందిస్తున్నారు.**



**మీడియా టుడే గజ్వేల్ ఏప్రిల్ 20**

శ్రీరామనవమి తర్వాత 15రోజులకు 3 ప్రాంతాలలో సీతారాముల కళ్యానాలు తెలంగాణ రాష్ట్రంలో ఘనంగా నిర్వహిస్తారు. భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాలతో ఈ కళ్యానాలు జరగడం విశేషం. ఈ ఆచారం ఆనాటి నుండి ఆనవాయితీగా వస్తుంది. గత కొన్ని సంవత్సరాలుగా ఈ కళ్యానానికి భద్రాచల నుండి ముత్యాల తలంబ్రాలు తీసుకొచ్చి అందిస్తున్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ తలంబ్రాలు భద్రాచల దేవస్థానం వారు ఊరికే ఇవ్వరు. రామకోటి సంస్థ వారు శ్రీరామనవమికి గోటి తలంబ్రాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి లక్షల మంది భక్తులచే శ్రీరామ నామాన్ని స్మరింప జెపిస్తూ క్వింటాల్ల కొద్ది వడ్లను ఓలిపించి గోటి తలంబ్రాలుగా తయారుచేపించి భద్రాచలం రామయ్య కళ్యాణనికి అందిస్తున్నారు. గత 4సంవత్సరాలనుండి రామకోటి సంస్థ గోటి తలంబ్రాలను అందిస్తుంది కాబట్టి తిరిగి రామకోటి సంస్థ భక్తికి మెచ్చి ప్రతి సంవత్సరం 100కిలోల ముత్యాల తలంబ్రాలును సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు భద్రాచల దేవస్థానం ఘనంగా సన్మానించి అందజేస్తుంది. అక్కడ అందజేయగానే నేరుగా ఇక్కడకు తీసుకొచ్చి 15రోజుల తర్వాత కళ్యాణం జరిగే గజ్వేల్, రాంసాగర్, బూర్గుపల్లి ఈ 3 ప్రాంతాల కమిటీ వారికి అందజేసిన పిదప గ్రామ, గ్రామాన కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న భక్తులకు రామకోటి రామరాజు అందజేసి రామభక్తిని చాటుకుంటున్నారు.

## ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం వద్దు

**- తక్షణ పరిష్కారానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశాలు**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్20(మీడియా టుడే):** ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్అ ధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖ పీడీ రవీంద్రనాథ్‌తో కలిసి ప్రజల నుండి వచ్చిన వినతిపత్రాలు, ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో హాజరైన ప్రజలు తమ వ్యక్తిగత, సామూహిక సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి వినతిపత్రాన్ని శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వెంటనే పరిష్కరించగల అంశాలను అక్కడికక్కడే పరిష్కరించాలని, మిగిలిన సమస్యలను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సూచించారు.ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ వినతులను పూర్తి వివరాలతో పాటు అవసరమైన ఆధార పత్రాలతో సమర్పిస్తే పరిష్కార ప్రక్రియ వేగవంతమవుతుందని కలెక్టర్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలని, ప్రతి ఫిర్యాదుకు సమర్థవంతమైన పరిష్కారం అందేలా అధికారులు కట్టుబడి పనిచేయాలని సూచించారు.

**ప్రజావాణిలో వచ్చిన కొన్ని దరఖాస్తులు.**

భద్రాచలంలో నివాసముంటున్న జనగాం సుజల అనే ఒంటరి మహిళ తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని, ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యల కారణంగా ఇద్దరు పిల్లలను చదివించే పరిస్థితి లేదని తెలుపుతూ,తన కుమారుడికి జిల్లాలోని ఏదైనా గురుకుల పాఠశాలలో ప్రవేశం కల్పించాలని కోరారు.చర్ల మండలం లింగాపురం గ్రామానికి చెందిన కొంగూరి పల్లవి తాను ఇంటర్మీడియట్ వరకు చదివి, ఎంపిహెచ్‌డబ్ల్యూ పూర్తి చేసి, ఏఎన్ఎం అప్రెంటిస్ కూడా పూర్తిచేశానని తెలిపారు . తనకు ఏదైనా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంట్రాక్ట్ లేదా అవుట్సోర్సింగ్ విధానంలో ఏఎన్ఎం ఉద్యోగం కల్పించాలని కోరుతూ చేసిన దరఖాస్తును కలెక్టర్ పరిశీలించి, తగు చర్యల కోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి పంపించారు.చర్ల మండలం ఆర్. కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధి ఆర్ఓఎఫ్ఆర్ హక్కు పత్రంతో 4.14 ఎకరాల భూమి ఉన్నదని తెలిపారు. అయితే హక్కు పత్రంలో తన ఫోటో స్థానంలో వేరే వ్యక్తి ఫోటో నమోదైందని, సమస్యను పరిష్కరించి సరిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా ప్రాజెక్టు అధికారి రఘునందన్ రెడ్డి ఎంపీడీవో రామస్వామి



**మీడియట్ టుడే న్యూస్ చిన్నంబావి, ఏప్రిల్ 20:**

చిన్నంబావి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను జిల్లా ప్రాజెక్టు అధికారి రఘునాథ్ రెడ్డి, ఎంపీడీవో రామస్వామి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినుల హాజరు బోధన విధానం, హాస్టల్ సౌకర్యాలు, భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న అధికారులు, బోధనలో నాణ్యత పెంపుపై దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. హాస్టల్ పరిసరాల్లో పరిశుభ్రత పాటిస్తూ, విద్యార్థినులకు పోషకాహారం అందించడంలో నిర్లక్ష్యం ఉండకూడదని ఆదేశించారు. అనంతరం రికార్డులను పరిశీలించి, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పాఠశాల నిర్వహణ జరగాలని సిబ్బందికి సూచనలు చేశారు.

## ఇస్నాపూర్ మల్లన్న స్వామి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 20 :**

ఇస్నాపూర్ మున్సిపల్ కేంద్రంలో గల మల్లన్న స్వామి దేవాలయంలో సోమవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేతంగా మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, శ్రీ కామరతి సమేత బీరప్ప స్వామి కళ్యాణం, జాతర మహోత్సవంలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కురుమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుమలత, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సర్పంచ్ కవితా రామ్మోహన్ రెడ్డి



**మర్కుక్ ఏప్రిల్ 20 (మీడియా టుడే)**

మర్కుక్ మండలం లోని ఎర్రవల్లి గ్రామంలో సోమవారం కొబ్బరికాయ కొట్టి ఉపాధి హామీ పనులను ప్రారంభించిన గ్రామసర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డి. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల ఉపాధి హామీ కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించారు అంతేకాకుండా ఎండ తీవ్రత వలన శరీరం తొందరగా నిరసించిపోతుంది కాబట్టి అలా జరగకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు .అంతే కాకుండా మంచినీటి సదుపాయాన్ని కూడా ఏర్పరచుకోవాలని సూచించారు. ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వికాస్ రెడ్డి మరియుఉప సర్పంచ్ సబితా కరుణాకర్ మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## నిధులు మంజూరు చేయాలని వినతి



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 20:**

రాయికల్ పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు సోమవారం బిజెపి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 11వ వార్డులో నీటీ ఎద్దడి తీవ్రంగా ఉందని మినీ ట్యాంక్ ఏర్పాటు చెయ్యాలి... 1వ, 5వ వార్డులోని బ్రిడ్జి పనులు తొందరగా పూర్తి చేయాలని కోరగా.....అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పుర్రె శ్రీధర్, కల్లెడ చిన్న ధర్మపురి, నాయకులు ఆసన్న, వేముల లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ పునఃప్రతిష్టాపనకు ఎమ్మెల్యే హాజరు



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 20**

: బెజ్జంకి మండలం గాగిల్లాపూర్ గ్రామంల సోమవారం శ్రీపోచమ్మ తల్లి అమ్మవారి ఆలయ పునః ప్రతిష్ట జరిగింది. ఈ మహోత్సవానికి మానకొండూర్ శాసనసభ్యులు, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, గాగిల్లాపూర్ గ్రామ సర్పంచ్ ఎర్రల జానకి రాజు, ఉప సర్పంచ్ చింతలపల్లి పద్మ, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఒగ్గ దామోదర్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా

# బోడుప్పల్‌లో చలివేంద్రం ప్రారంభం

- బోడుప్పల్ టీ.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు రామోల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం
- వేసవి వేడిలో ప్రజలకు ఊరటగా చలివేంద్రం - ప్రజల దాహార్తి తీర్చేందుకు ప్రత్యేక ఏర్పాట్లు



**ఉప్పల్, ఏప్రిల్ 20 (మీడియా టుడే ప్రతినిధి):**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా బోడుప్పల్‌లో టీ.ఎన్.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్, వీరారెడ్డి కాలనీ లో టీ.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు రామోల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ చలివేంద్రాన్ని టిడిపి మల్కాజ్గిరి పార్లమెంట్ కార్యదర్శి వాసునూరి సన్నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా రామోల శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ వేసవి ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో విద్యార్థులు, ప్రయాణీకుల దాహార్తి తీర్చేందుకు ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎప్పటికప్పుడు కృషి చేస్తోందని తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని కొనియాడారు. యువతకు ప్రాధాన్యత ఇస్తూ విద్య, ఉపాధి రంగాల్లో ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తుందని తెలిపారు. బోడుప్పల్ ప్రాంతంలోని ప్రధాన కూడళ్లలో కూడా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. అనంతరం చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్ చేసి, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బద్దుల గాలయ్య, శ్రీకాంత్, సురేష్, సుధాకర్, విజయ్, సాయి, శ్యామ్, నవీన్, శీను తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్- 218 దరఖాస్తుల స్వీరణ



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే, ఏప్రిల్ 20**

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 218 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఏఓ కలెక్టరేట్, తహసీల్ ఆఫీస్ బోయినపల్లి, చందుర్తి, గంభీరావుపేట, ఎంపీడీఓ ఇల్లంతకుంట, విద్యాశాఖ, లీడ్ బ్యాంక్ మేనేజర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, డీ, ఈ సెక్షన్ సూపరిండెంట్, జీజీ హెచ్ సిరిసిల్ల, పశు వైద్య సంవర్ధక శాఖ, అటవీ శాఖ, జిల్లా వైద్యాధికారి, మైనార్టీ సంక్షేమ శాఖ, ఎక్సైజ్ అధికారికి ఒకటి చొప్పున వచ్చాయి. ఎంపీడీఓ బోయినపల్లి, గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, ఆర్డీఓ సిరిసిల్లకు -2 చొప్పున, చేనేత జౌళి శాఖ, ఎంపీడీఓ చందుర్తి, ఎస్పీ కార్యాలయం, తహసీల్ ఆఫీస్ కోనరావుపేట, జిల్లా పౌర సరఫరాల అధికారి, డీటీసీపీఓ, నీటి పారుదల శాఖకు -3 చొప్పున, తహసీల్ ఆఫీస్ ఇల్లంతకుంట, విద్యుత్ శాఖ, ఎస్డీసీ, తహసీల్ ఆఫీస్ ముస్తాబాద్, తహసీల్ ఆఫీస్ వేములవాడ, వేములవాడ రూరల్, ఎల్లారెడ్డిపేటకు - 4 చొప్పున, ఎంపీడీఓ కోనరావుపేట, తంగళ్ళపల్లి, మున్సిపల్ వేములవాడకు - 5 చొప్పున, ఆర్డీఓ వేములవాడకు -6, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, తహసీల్ ఆఫీస్ సిరిసిల్లకు - 7 చొప్పున, ఉపాధి కల్పనా శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి 13 చొప్పున, తహసీల్ ఆఫీస్ తంగళ్ళపల్లికి -11, గృహ నిర్మాణ శాఖకు -31, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు -35 వచ్చాయి. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు రాధాభాయి హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ మ్యాచ్‌లకు ట్రాఫిక్ అలర్ట్

- ఉప్పల్‌లో ప్రత్యేక మార్గమార్పులు- మ్యాచ్ తేదీలు - ట్రాఫిక్ ఏర్పాట్లు
- భారీ వాహనాలపై మార్గమార్పులు - ఏప్రిల్ 21న ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ
- ప్రజలకు సూచనలు- ప్రధాన మార్గమార్పుల దారులు
- ప్రేక్షకులకు వాహన నిలిపే ఏర్పాట్లు -పోలీసుల విజ్ఞప్తి

| S.No | Route of approach of Heavy vehicles | Diversion Point/End point of plying | Diversion / Suggested route |
|---|---|---|---|
| 1 | Ghatkesar → Chengicherla → Boduppal → Peerzadiguda → Uppal → LB Nagar | HMDA Bhagayath, Uppal at Mehfil Hotel. | HMDA Bhaghayath → Nagole → L.B.Nagar. |
| 2 | LB Nagar → Uppal → Ghatkesar or Taranaka. | U Turn at Nagole Metro Station | Nagole Metro Station → HMDA Bhgayath → Toyota U Turn → Bouduppal → Chengicherla → Ghatkesar (or) IOCL Cherlapally → Tarnaka |
| 3 | Tarnaka → Uppal → Ghatkesar or LB Nagar. | Habsiguda X Road | Nacharam → NFC Rotary → IOCL Cherlapally → Chengicherla → Ghatkesar (or) Boudppal → HMDA Bhagayath → Nagole → L.B.Nagar. |
| 4 | Ramanthapur → Uppal → Ghatkesar or LB Nagar. | Street No 8 | Habsiguda X Roads → Nacharam → NFC Rotary → IOCL Cherlapally → Ghatkesar or LB Nagar. |

**ఉప్పల్, ఏప్రిల్ 20 (మీడియా టుడే ప్రతినిధి):**

భారత ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) – 2026 క్రికెట్ మ్యాచ్‌లు ఏప్రిల్ 5, 13, 18, 21 మరియు మే 3, 6, 22 తేదీలలో ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో నిర్వహించబడనున్నాయి. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని మార్గమార్పులు అమలు చేయనున్నారు. లారీలు, డంపర్లు, ట్రక్కులు, టిప్పర్లు, వాటర్ ట్యాంకర్లు, జేసీబీలు, ప్రైవేట్ బస్సులు, ట్రాక్టర్లు వంటి భారీ వాహనాలకు ప్రత్యేక మార్గమార్పులు అమల్లో ఉంటాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ సందర్భంగా ఏప్రిల్ 21న మధ్యాహ్నం 12:00 గంటల నుంచి రాత్రి 12:00 గంటల వరకు నాగోల్––హబ్సిగూడ, బోడుప్పల్–అంబర్‌పేట్ మార్గాల్లో ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉంది. ప్రజలు వీలైనంత వరకు రద్దీ మార్గాలను నివారించి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలి. ఆర్టీసీ బస్సులు, మెట్రో రైలు వంటి ప్రజా రవాణా వాహనాలను ఉపయోగించుకోవాలని అధికారులు సూచించారు. ఘట్‌కేసర్, ఎల్.బి.నగర్, తార్నాక, రామంతాపూర్ ప్రాంతాల నుంచి ఉప్పల్ వైపు వచ్చే భారీ వాహనాలను నాగోల్, నాచారం, ఎన్‌ఎఫ్‌సీ, చెర్లపల్లి మార్గాల ద్వారా మళ్లిస్తారు. వరంగల్–హైదరాబాద్ వాహనాలు ఔటర్ రింగ్ రోడ్ ద్వారా ప్రయాణించాలి. స్టేడియం బయట 500 మీటర్ల పరిధిలో నాలుగు వాహన నిలిపే ప్రదేశాలు ఏర్పాటు చేయగా, ప్రత్యేక అనుమతి పత్రాలు కలిగిన వీఐపీ/వీవీఐపీ వాహనాలకు స్టేడియం లోపల ప్రత్యేక వాహన నిలిపే ఏర్పాట్లు కల్పించారు. ప్రజలు తమ ప్రయాణాలన ముందుగానే ప్రణాళిక చేసుకొని ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ మల్కాజ్గిరి ట్రాఫిక్ పోలీసులకు సహకరించవలసిందిగా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్–××) విజ్ఞప్తి చేశారు.

# ఈకో టూరిజం వల్ల మారనున్న అనంతగిరి రూపురేఖలు

### ఈకో టూరిజం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు- సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 మీడియా టుడే**

వికారాబాద్ జిల్లా కేంద్రానికి సమీపాన ఉన్న అనంతగిరి ఈకో టూరిజం వల్ల అనంతగిరి రూపురేఖలే మారబోతున్నాయని, పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు పెద్ద మొత్తంలో పనులు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. సోమవారం అనంతగిరి గుట్టలో ఈకో టూరిజం అభివృద్ధిలో భాగంగా అనంతగిరి ఈకో అర్బన్ పార్క్, అనంతగిరి కొండల వీక్షణ గోపురం, అనంతగిరి పర్యావరణ పట్టణ ఉద్యాన వనము, అటవీ అతిథి గృహంలో డెక్కన్ వుడ్స్ అండ్ ట్రైల్స్ దీ బ్రీజ్ ను అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ డాక్టర్ సి.సువర్ణ, చీఫ్ కన్సర్వేటర్లు ప్రియాంక వర్గీస్, సునీత భగవత్, జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ , మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అన్నలతో కలిసి సభాపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ అనంతగిరి ప్రాంతాన్ని పర్యావరణ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడం వల్ల వికారాబాద్ దశలవారీగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈకో టూరిజం వల్ల పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందడమే కాకుండా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబడుతాయని ఆయన తెలిపారు. అనంతగిరిగుట్టలో వివిధ ఔషధ గుణాలు కలిగిన మూలికల చెట్లు ఉన్నందున పర్యాటకులు ఈ ప్రాంతానికి పెద్ద మొత్తంలో వస్తున్నారని ఆయన తెలిపారు. ప్రస్తుతం చేపడుతున్న పనులంటిని త్వరితగతిన పనులను చేపట్టి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం మూసీ నది జన్మస్థల ప్రాంతాన్ని అధికారులతో కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమాల్లో అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

# ఐకెపి సెంటర్ ను సందర్శించిన కలెక్టర్ కె. హైమావతి



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 20 :** కోహెడ మండలం లోని బస్వాపూర్ గ్రామంలో గల ఐకేపి సెంటర్ ను సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి సందర్శించి వరి ధాన్య కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సెంటర్ లో గన్ని బ్యాగ్ లు, తేమ శాతం కొలిచే యంత్రాలు, కంతాల, పాడి క్లీనర్లు, వేసవి కాలం దృష్టి కుండలో తాగునీటి వసతి, అకాల వర్షాలు వల్ల ధాన్యం తడవకుండా టార్పలిన్ షీట్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. తేమశాతం చెక్ చేసి తేమశాతం రాగానే వెంటనే లోడ్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రిజిస్టర్ వెరిఫై చేశారు. రైతులతో మాట్లాడారు ధాన్యం లోడ్ చెయ్యడం కోసం లారీలు కొరత ఉందని తెలపగా ట్రాన్స్పోర్ట్ కాంటాక్టర్ లతో మాట్లాడి సరిపడినన్ని లారీలు అందుబాటులో ఉంటే విధంగా చూసుకోవాలని అధికారులు ఆదేశించారు.

## కోహెడ మండలం తీగలకుంటపల్లి గ్రామంలో చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్ స్వర్ణలత




చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 20 : సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగలకుంటపల్లి గ్రామంలో సర్పంచ్ మ్యాకల స్వర్ణలత-సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. వేసవికాలం ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో గ్రామ ప్రజలకు మరియు ప్రయాణికులకు త్రాగునీటి సదుపాయం కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరులో బడిబాట కార్యక్రమం

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 20:**




రాయికల్ మండలం ఆలూరు గ్రామంలో ఎంపిపిఎస్ పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా 6వ వార్డు సభ్యులు ద్యావనపెల్లి స్వాతి తన ఇద్దరు కూతుర్లు సాత్విక, రిత్వికలను ప్రభుత్వ పాఠశాలలో 4వ తరగతి,1వ తరగతిలో అడ్మిషన్ తీసుకొని ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా సర్పంచ్ నల్లాల స్వామి మాట్లాడుతూ అన్ని వసతులు వున్న ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సల్ల మహేష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్కినపల్లి సతీష్, ఉపాధ్యాయులు సునీత, సాయికృష్ణ, శృతి, రమేష్ రెడ్డి, ఎఎపిసి చైర్మన్ చిలుక విజయ, విద్యాభివృది కమిట్ అధ్యక్ష కార్యదర్శులు చిలుక సంజీవ్, నల్లాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### ప్రజావాణికి 125 దరఖాస్తులు - జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 మీడియా టుడే**

వికారాబాద్ జిల్లాలో "ప్రజావాణి" కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరెట్ కార్యాలయ సమావేశం హాలు నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు విన్నవిస్తూ దరఖాస్తులు సమర్పించారని కలెక్టర్ తెలిపారు. స్వీకరించిన ప్రతి ఫిర్యాదు పై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాశించారు.ముఖ్యంగా భూసంబంధిత సమస్యలు,విద్యుత్ , పింఛన్లు, రేషన్ కార్డులు, గృహ నిర్మాణము, వ్యవసాయం,ఉపాధి అంశాలపై 125 వినతులు అందాయన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వేగంగా పరిష్కరించెందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి ఫిర్యాదుపై సమయపాలనతో చర్యలు తీసుకొని సమస్య లను పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో జడ్ పి సి ఇ ఓ సుధీర్,ఆర్ డి ఓ వాసు చంద్ర,డి ఆర్ డి ఓ శ్రీనివాస్, మైనారిటీ అధికారి రాజేశ్వరి,వివిధ శాఖ ల జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే, ఏప్రిల్ 20 :** కరీంనగర్‌లోని వాసుదేవ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 137A సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఉచిత హెల్త్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉచితంగా లివర్ ఫంక్షన్ టెస్టులు (LFT) నిర్వహించబడగా, సుమారు 100 మంది రోగులు క్యాంప్‌లో పాల్గొన్నారు. వీరిలో 56 మంది రోగులకు ఉచిత సీరం ఫైబ్రోస్కాన్ పరీక్షలు (ప్రతి ఒక్కటి సుమారు రూ. 600 విలువైనవి) చేయబడినాయి. ఈ పరీక్షల ద్వారా ముగ్గురు పచ్చ కామెర్ల (జాండిస్) రోగులను గుర్తించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఏప్రిల్ 19న జరుపుకునే వరల్డ్ లివర్ డే సందర్భంగా ఈ క్యాంప్‌ను ఏప్రిల్ 20న నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్తులో ప్రతి మూడు నెలలకు ఒకసారి, సంవత్సరానికి నాలుగు సార్లు ఇలాంటి ఉచిత హెల్త్ క్యాంప్‌లను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అదనంగా, త్వరలో లివర్ ఫైబ్రోస్కాన్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ప్రజలు ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు అలవరచుకోవాలని, మద్యపానం తగ్గించాలని, ప్రతిరోజూ కనీసం 45 నిమిషాలు వ్యాయామం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ నాయకులు డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, ఇంజనీర్ కోల అన్నా రెడ్డి, జిల్లా గవర్నర్ కొంజర్ల మహేష్, సుద్దపెల్లి ప్రసాద్, విద్యాసాగర్ రెడ్డి, పుల్లాల శ్యామ్, అబ్కారీ శాఖ S.I గొర్ల రాజేష్, కానిస్టేబుల్ జీవన్, నాగేశ్వర్, కుమారస్వామి, ఆచివర్స్ వెంకటేశ్వర్లు, నాగరాజు, సుధాకర్, టీవీ రావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అలాగే అలయన్స్ క్లబ్ ఇల్లంతకుంట అధ్యక్షుడు నర్సయ్య, కార్యదర్శి బాలరాజు, అల్లాడి ఆనంద్ కుమార్, అలయన్స్ క్లబ్ మానేరు ప్రతినిధి బత్తిని శ్రీనివాస్, జాయింట్ రా=నా అడ్వకేట్ హర్జీత్ సింగ్ తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా బసవ జయంతి

### -ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి

**నారాయణఖేడ్:** వీరశైవ సాంప్రదాయాన్ని మహో జ్వలంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన గొప్ప భక్తుడు బసవేశ్వరుడు అని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. సోమవారం ఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ శెట్కర్ కలిసి నారాయణఖేడ్ మండలం జూకల్ గ్రామంలో బసవ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని బస్సు డిపో సమీపంలో వీరశైవ జంగమ సమాజ కమిటీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 12వ శతాబ్దంలోనే బసవేశ్వరుడు మానవ మండపం ఏర్పాటు చేసి సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు.




బలహీన వర్గాలకు, స్త్రీలకు ప్రతినిత్యం కావాలని స్వతంత్రం వచ్చిన నాటి నుంచి ప్రజాస్వామ్యంలో, పార్లమెంటరీ వ్యవస్థలో అవకాశాలు రావాలని పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ శెట్కర్ ,సర్పంచ్ లింగాపురం రజిత వినయ్ కుమార్, ఉప సర్పంచ్ బానోవత్ దేవ్ సింగ్, మున్సిపల్ కౌన్సిలర్ బాణాపూర్ రాజు, ఈదులపల్లి మల్లన్న పటేల్, ఇందూరు మల్లన్న పటేల్, కోటప్పల రవి పటేల్, ఉజాలంపాడ్ మల్లన్న పటేల్, పిసిసి సభ్యులు శంకరయ్య స్వామి, ఆనంద్ సామి, సిద్దయ్య సామి, పంచగామ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాలలో పారిశుద్ధ్యశీ, నాణ్యమైన భోజనం పై ప్రత్యేక దృష్టి

### జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 మీడియా టుడే**

వికారాబాద్ జిల్లా వసతి గృహాలలో పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేటి నుంచి సంక్షేమ వారోత్సవాల నేపథ్యంలో మొదటి రోజున సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాల వంట గదులు, పరిసరాలు, పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, ఆహార నాణ్యతపై అవగాహన కింద సోమవారం జిల్లా కేంద్రంలో ఉన్నఎస్సి మరియు బిసి బాలుర వసతి గృహాలను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సందర్శించారు.వంట విధానం, వంట తయారీ ప్రక్రియను పరిశీలించి, మెనూ ప్రకారము విద్యార్థులకు అందిస్తున్న భోజనం శుభ్రంగా,




రుచికరంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. వంటకు ఉపయోగిస్తున్న పదార్థాల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సరుకులు నాణ్యతతో సరైన ప్రమాణాలతో ఉండాలని ఆదేశించారు వసతి గృహాల పరిసరాల్లో పారిశుద్ధ్యం పరిస్థితిని పర్యవేక్షించి, ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించాలని తెలిపారు. విద్యార్థులు తిరిగి వచ్చే వరకు ఏవైనా మరమ్మత్తు పనులు ఉంటె వాటిని పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఎస్సి వెల్ఫేర్ అధికారి జయపాల్ రెడ్డి, మాధవ రెడ్డి ,ఎం పి డి ఓ వినోద్ కుమార్, సంబంధిత అధికారులు ఉన్నారు.

# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

### రాష్ట్ర ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ మీడియా టుడే,ఏప్రిల్ 20, 2026:**

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ రాష్టంలో త్వరలో చేపట్టే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమములో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ఓటర్ల జాబితాను ఎ, బి, సి, డి కేటగిరీలుగా విభజించి ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లు ప్రతి ఇంటింటిని సందర్శించి వివరాలు సేకరించాలని తెలిపారు. గ్రామాలలో సెర్ప్ సిబ్బంది, మున్సిపాలిటీలలో మెప్మా సిబ్బంది సహకారం తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని, సెర్ప్, మెప్మా సిబ్బందితో ఓటరు జాబితాపై ప్రత్యేక సమగ్ర సవరణపై విస్తృత ప్రచారం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో మ్యాపింగ్ చేసుకునేలా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయంతో స్పష్టమైన జాబితా రూపకల్పన చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి పక్కన తాటి వనంలో చెలరేగిన మంటలు

**చిరుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 20 :** కొత్తపెల్లి నుండి ముల్కనూర్ వెళ్లే రహదారి ఇరువైపులా సోమవారం మధ్యాహ్నం తాటివనంలో మంటలు చెల రేగాయి. మంటలు చెలరేగి దట్టమైన పొగ వ్యాపించడంతో పక్కనే ఉన్న పంట పొలాలలో ఉన్న రైతులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే తేరుకొని కుండలతో నీళ్లు తెచ్చి మంటలు ఆర్పడానికి ప్రయత్నించారు. రహదారి పొడవునా ఇరుపక్కల మంటలు చెలరేగడంతో రహదారి వెంట వెళ్లే ప్రయాణికులు, వాహనాలు ఎక్కడికి అక్కడే కొద్దిసేపు ఆగిపోయాయి. మంటలు కొద్దిసేపటికి తగ్గుముఖం పట్టగానే ప్రయాణికులు వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. పక్క పొలంలోని రైతులు మంటలు తగ్గేదాకా నీళ్లు పోస్తూ అక్కడే ఉన్నారు. ఈ



మంటలు ఎలా మొదలయ్యాయో తెలియక రైతులు అయామయంలో పడిపోయారు. రహదారి వెంట వెళ్లేవాళ్లు బీడీ లు, సిగరెట్లు త్రాగి ఆర్పకుండానే పక్కన పడేశారామోనని అనుమానం వ్యక్తం చేశారు. రహదారి వెంట ప్రయాణించేవాళ్లు సిగరెట్లు కాల్చి ఆర్పకుండా పక్కన పడవేయద్దని రైతులు గ్రామస్తులు కోరుతున్నారు.

మీడియా టుడే

మంగళవారం, ఏప్రిల్ 21, 2026

# ప్రజలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి

**- ఎమ్మెల్యే పాయం - సాంకేతిక సమస్యలపై వెంటనే స్పందించాలని ఆదేశం**



**మణుగూరు,ఎప్రిల్20(మీడియా టుడే):**
పినపాక నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎండాకాలంలో ప్రజలకు ఎటువంటి విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తోందని, లో-వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. గాలివానల వల్ల చెట్లు విరిగి పడటం లేదా విద్యుత్ లైన్లు దెబ్బతినే పరిస్థితుల్లో వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాలని స్పష్టం చేశారు.అలాగే విద్యుత్ లైన్ల నిర్వహణ పనులను ఉదయం 10 గంటలలోపే పూర్తి చేయాలని, మధ్యాహ్నం వేళల్లో విద్యుత్ నిలిపివేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఈలు, ఏడీఈలకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో భద్రాచలం డివిజన్ విద్యుత్ శాఖ డి.ఈ. జీవన్ కుమార్, ఏ.డి.ఈ. ఉమామహేశ్వరరావు, లారెన్స్‌తో పాటు వివిధ మండలాల ఏఈలు పాల్గొన్నారు.

# 14 సంవత్సరాల పిల్లలకు హెచ్‌పివి వ్యాక్సినేషన్ వేయించాలి

**ఆరోగ్యంవంతమైన తెలంగాణగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి**

**సర్పంచి మందుల నాగయ్య**

**కోదాడ, ఏప్రిల్ 20 (మీడియా టుడే)-:**
14 సంవత్సరాల నిండిన బాలికలకు హ్యూమన్ ప్యాపిలోమా వైరస్ వ్యాక్సిన్ వేయించి ఆరోగ్యవంతమైన తెలంగాణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సర్పంచి మందుల నాగయ్య అన్నారు. మండల పరిధిలోనే గుడిబండ గ్రామంలో గల గ్రామపంచాయతీ ఆవరణంలో హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచి మందుల నాగయ్య ముఖ్య అతిథిగా పాల్గొని వ్యాక్సినేషన్ ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రభుత్వము ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది కావున 14 సంవత్సరాల లోపు ఆడపిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వ్యాక్సిన్ చేయడం వల్ల ముందు జాగ్రత్తగా గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ ను నివారించవచ్చని తెలిపారు. ఈ వ్యాక్సిన్ విలువైనది కావున ప్రజలు సద్వినియోగం చేసుకోని ఆరోగ్యవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్



హెచ్ పి డా, నాగూర్ బి, సూపర్వైజర్ సిద్ధమ్మ, ఏఎన్ఎం చంద్రకళ, హెల్త్ అసిస్టెంట్ విజయ్, సెక్రటరీ అవినాష్ రెడ్డి, జిపిఓ ఈశ్వర్, వెంకయ్య, గురునాథం, సూరయ్య, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు

**కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహోన్నత వ్యక్తి బసవన్న**

**బసవన్న బోధనలు నేటి సమాజానికి ప్రేరణగా నిలుస్తాయి - జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 మీడియా టుడే**
వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.మహాత్మా బసవేశ్వర జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి.సోమవారం కలెక్టరెట్ కార్యాలయ సమావేశం హాలు నందు బి సి వెల్ఫేర్ అధికారి ఆధ్వర్యంలో లో ఏర్పాటు చేసిన మహాత్మా బసవేశ్వర జయంతి సందర్భంగా జిల్లా అధికారులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక సమానత్వం, న్యాయం, మరియు సదాచారం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు బసవన్న, కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడుతూ మహోన్నత సందేశంతో సమాజానికి మార్గదర్శకత్వం వహించారని,ఆయన బోధనలు నేటికీ సమాజానికి ప్రేరణగా నిలుస్తున్నాయని అన్నారు.వారి ఆశయాలను ఆచరణలో పెట్టి, సమానత్వం, సౌభ్రాతృత్వం, సేవా భావంతో ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా జడ్ పి సి ఇ ఓ సుధీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్,ఆర్ డి ఓ వాసు చంద్ర, బి సి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి, వివిధ శాఖ ల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# విస్తృత సదుపాయాలతో ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ - నూతన భవనంలోకి తంగళ్ళపల్లి తహసీల్దార్ కార్యాలయం**

**ప్రారంభించిన జిల్లా కలెక్టర్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 20**
విస్తృత సదుపాయాలతో ప్రజలకు పారదర్శకమైనసేవలుఅందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం తంగళ్ళపల్లి తహసీల్దార్ కార్యాలయానికి కేటాయించిన నూతన భవనాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాత భవనంలో కొనసాగుతున్న కార్యాలయాన్ని విశాలమైన, ఆధునిక సదుపాయాలతో కూడిన నూతన భవనంలోకి మార్చడం వల్ల ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అనుకూల వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ కార్యాలయాలను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు అందించే ప్రతి సేవలో పారదర్శకత ఉండాలని, ఫైళ్లను ఆలస్యం చేయకుండా వేగంగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలు కార్యాలయానికి వచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సమయ పాలనతో సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విస్తృత స్థలంతో, సౌకర్యవంతమైన వాతావరణంతో ఈ నూతన కార్యాలయం ద్వారా ప్రజలు సులభంగా తమ పనులను పూర్తి చేసుకునే అవకాశం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. కార్యాలయ సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించి, ప్రజలకు సకాలంలో సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వంపై ప్రజల నమ్మకాన్ని పెంపొందించే విధంగా ప్రతి అధికారి పని చేయాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింగం, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, వివిధ గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు లేని పాఠశాలపై చర్యలు

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 20:**
రాయికల్ పట్టణంలో ప్రభుత్వ గుర్తింపు లేకుండా తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలను సోమవారం విద్యాశాఖ అధికారులు మూసివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత విద్యాసంవత్సరం వరకు రాయికల్‌లో నిర్వహించబడిన పాఠశాల ప్రస్తుత విద్యా సంవత్సరానికి రామాజిపేట గ్రామంలో అధికారిక గుర్తింపుతో కొనసాగుతోంది. అయితే అదే పాఠశాల పాత భవనాన్ని ఉపయోగించి రాయికల్‌లో మళ్లీ నిర్వహిస్తున్న విషయం తెలిసి పాఠశాలను మూసి వేసినట్లు తెలిపారు.



# హెచ్ పివి వ్యాక్సిన్ సద్వినియోగం చేసుకోవాలి - సర్పంచ్ సురేష్



**కోదాడ, ఏప్రిల్ 20( మీడియా టుడే)-:**
కోదాడ మండల పరిధిలో దోరకుంట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు హెచ్ పి వి గర్భాశయ క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ టీకా విద్యార్థులకు ఏఎన్ఎం మీనాకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు 14 -15 సంవత్సరాలు వచ్చిన ప్రతి మహిళ ప్రతి ఒక్కరు తీసుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ పాలకీ సురేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు .వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రతి ఒక్క పథకాన్ని గ్రామ ప్రజల అభివృద్ధి చేరే విధంగా తోడ్పడుతానని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్స్ కృష్ణవేణ, నాగమణి ఆశా వర్కర్లు ఎల్లమ్మ, అరుణ గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# రైతులకు మద్దతు ధర అందించేందుకు కొనుగోలు కేంద్రాలు

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ముస్తాబాద్ మండలం గూడెం, తంగళ్ళపల్లి మండలం**

**తాడూర్ గ్రామంలో కొనుగోలు కేంద్రాల ప్రారంభం**



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : ఏప్రిల్ 20**
రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వ మద్దతు అందించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారుముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో ఐకేపీ ఐకేపీ ఆద్వర్యంలో, తంగళ్ళపల్లి మండలం తాడూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సోమవారం ప్రారంభించారు. కొనుగోలు కేంద్రంలో రైతుల కోసం ఏర్పాటు చేసిన టెంట్, నీటి వసతి పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. ధాన్యం తేమ శాతం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా రైతుల సౌకర్యం కోసం ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా ఇతర శాఖల ఆధ్వర్యంలో మొత్తం 239 కొనుగోలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సరైన తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. ధాన్యం సేకరణ పై ఇప్పటికే మార్కెటింగ్, పౌర సరఫరాల శాఖ, జిల్లా వ్యవసాయ అధికారి, సహకార శాఖ అధికారి, రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించామని గుర్తు చేశారు. కొనుగోలుకు కావలసిన ఎలక్ట్రానిక్ యంత్రాలు, గన్ని సంచులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. వేసవి నేపథ్యంలో రైతుల కోసం టెంట్లు, నీటి వసతి, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలిపారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు తలారి రాణి, స్వరూపారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింగం, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ గీత, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, అఫ్జల్ బేగం, తహసీల్దార్లు ఫరూఖ్, విజయ ప్రకాష్ రావు, ఎంపీడీఓ లచ్చాలు, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ఆహారం అందించాలి

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 20:**



విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని జడ్పి సీఈవో గౌతమ్ రెడ్డి సూచించారు. రాయికల్ మండలం అల్లీపూర్ ప్రజల పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా అల్లీపూర్ మహత్మ జ్యోతి రావు పూలే గురుకుల పాఠశాలను సోమవారం సీఈఓ గౌతమ్‌రెడ్డి సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనంను పరిశీలించి.. నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. వంట సామాగ్రి నాణ్యతను, శౌచాలయాలను పరిశీలించారు. వీరి వెంట ఎంపీడీవో చిరంజీవి, ఇన్‌ఛార్జ్ సెక్రెటరీ శ్రీహరి, ప్రిన్సిపాల్ స్వప్నకుమారి, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ గంగ ప్రసాద్, డిప్యూటీ వార్డెన్ కిషోర్, హెల్త్ సూపర్వైజర్ నరేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎం సహాయ నిధి

**యాచారం,మార్చి20(మీడియా టుడే)**



మండలంలోని నందివనపర్తి గ్రామానికి చెందిన కొండాపురం సత్తయ్య కు మంజూరైన సిఎం రిలీఫ్‌ఫండ్ నుండి వచ్చిన చెక్కును వారికి కుటుంబానికి అందించారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుంది అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం విద్యా, వైద్యం కు అధిక ప్రాధాన్యత ఇస్తుంది అని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నర్రే శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ కొంగరీ యాదగిరి, వార్డు సభ్యులు నుకం శ్రీలత మహేందర్, తెలుగమల్ల భవాని నరేందర్,బాబర్,సబావట్ హరీశ్వర్,మూలి రమేష్,సాజిద్, షాహిద్, తెలుగమల్ల రవి, బండి అలెగ్జాండర్,ముచర్ల వెంకట రమణ,ముచర్ల యాదగిరి,సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

మీడియా టుడే

మంగళవారం, ఏప్రిల్ 21, 2026

## విగ్రహ పునఃప్రతిష్టాపనకు ఎమ్మెల్యే హాజరు

**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 20 :**



బెజ్జంకి మండలం గాగిల్లాపూర్ గ్రామంలో సోమవారం శ్రీపోచమ్మ తల్లి అమ్మవారి ఆలయ పునః ప్రతిష్ట జరిగింది.ఈ మహోత్సవానికి మానకొండూర్ శాసనసభ్యులు, టీపీసీసీ ఎస్సీ సెల్ ఛైర్మెన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలోబెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పులి కృష్ణ, గాగిల్లాపూర్ గ్రామ సర్పంచ్ ఎర్రల జానకి రాజు, ఉప సర్పంచ్ చింతలపల్లి పద్మ,బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఏఎంసి వైస్ ఛైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహనలో "అగ్నిమాపక వారోత్సవాల అవగాహన కార్యక్రమం

**అగ్ని ప్రమాదాలపై అవగాహన చాలా అవసరం - ఆచార్య ఉమేష్**

**ముందస్తు జాగ్రత్తతో ప్రమాదాలను నివారించుకోవాలి- శ్రీనివాసరెడ్డి**




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 20 :**
నగరంలోని శాతవాహన విశ్వవిద్యాలయంలో "ప్రగతి పథంలో తెలంగాణ అగ్నిమాపక శాఖ సంసిద్ధత " అనే అంశంపై తెలంగాణ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ ఢ సివిల్ డిఫెన్స్ శాఖ, నిర్వహించిన అగ్నిమాపక భద్రత వారోత్సవాల లో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లైబ్రరీ ఆడిటోరియంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరగగా మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలను నివారించడానికి భవిష్యత్తు ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అందరూ సంసిద్ధులై ఉంటేనే ప్రమాదాలను నివారించవచ్చని తెలియజేశారు.ముఖ్యఅతిథిగా హాజరైన ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ మన విశ్వవిద్యాలయాన్ని అగ్ని ప్రమాదాల నుండి కాపాడుకోవడానికి మనమే నడుం బిగించుకోవాలని ప్రత్యేకంగా పర్యావరణాన్ని కాపాడుకోవడానికి వివిధ రకాల జంతువులను రక్షించడానికి ప్రమాదాల నివారణకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలని గత సంవత్సరం కొన్ని వన్యప్రాణులు కార్చిచ్చు వల్ల చనిపోవడం చాలా బాధ కలిగించిందని అందువల్లనే మిషన్ భగీరథ పైప్లైన్ సాయంతో విశ్వవిద్యాలయంలోని అన్ని ప్రధాన కళాశాలల వద్ద వాటర్ పాయింట్స్ పెట్టామని దీనివలన అగ్ని ప్రమాదాలను కొంతవరకు నివారించడం సులభమవుతుందని తెలియజేస్తూ రెండవ ఫైర్ స్టేషన్ ని కూడా కరీంనగర్లో ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో వసతి గృహాలలో కానీ ప్రయోగశాలలో కానీ విద్యార్థులు చాలా అప్రమత్తంగా ఉండాలని ముందస్తు జాగ్రత్త తోనే మనం ప్రమాదాలను నివారించవచ్చని తెలియజేస్తూ భారతదేశంలో ప్రతిరోజు 35 మంది అగ్ని ప్రమాదాల బారిన పడి చనిపోతున్నారని అందులో 80% హానికరమైన పొగ రసాయనిక మిశ్రమాల వలన ఊపిరాడక చనిపోతున్నారని దీనిపై అవగాహన చాలా అవసరమని తెలియజేస్తూ వివిధ రకాల అగ్ని ప్రమాదాలకు సంబంధించిన జాగ్రత్తలను గురించి, వాటిని ఎదుర్కోవడానికి కావలసిన మెలకువలను గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలోఅతిథులుగా డా. డి. హరికాంత్ ఓ ఎస్ డి టు వి సి,డా. ఎస్. రామకాంత్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్,లిడా. కె. పద్మావతి ఆర్ట్స్ లా కళాశాల ప్రిన్సిపల్ పాల్గొని ప్రమాదాల విపత్తు నివారణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల అధ్యాపకులు ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు కామర్స్ కళాశాల అధ్యాపకులతో పాటు మూడు కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొని అవగాహన పెంచుకున్నారు.

## గద్వాల్ ట్రాఫిక్ పోలీసులకు చలువ కళ్లద్దాలు పంపిణీ

**జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఐపీఎస్ - మండే ఎండలో విధులు**

**నిర్వర్తించే పోలీసులకు ఉపశమనం సేవాభావానికి నిదర్శనం**



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 20**
జోగుళాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీసుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్. ఆదర్శప్రాయ కార్యక్రమాన్ని నిర్వహించారు.మండే ఎండలో నిరంతరం విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు చలువ కళ్లద్దాలు (సన్ గ్లాసెస్) పంపిణీ చేసి వారికి ఉపశమనం కలిగించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ట్రాఫిక్ పోలీసుల సేవలు సమాజానికి అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఎండలో గంటల తరబడి విధులు నిర్వర్తించే సమయంలో కళ్ల రక్షణ ఎంతో అవసరమని, ఈ కళ్లద్దాలు వారి ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు విధుల్లో మరింత చురుకుదనాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.అలాగే ప్రస్తుత ఎండల తీవ్రత దృష్ట్యా అన్ని జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. తగిన రక్షణ చర్యలు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్య క్రమంలో ఆర్ఐలు నరేష్, విద్యాసాగర్, ఆర్ ఎస్సై బాలచంద్రుడు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# వాతావరణ ప్రభావాలతో పంపింగ్‌కు అంతరాయం

**ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో జలమండలి**

**అధికారులు,సిబ్బంది రాత్రింబవళ్లు కృషి చేస్తున్నారు**

**నిరంతర తాగునీటి సరఫరా కోసం జలమండలి అప్రమత్తం**





**బాపట్ల కృష్ణమోహన్,మీడియా టుడే,ఏప్రిల్ 20:**
హైదరాబాద్ నగరానికి తాగునీటిని సరఫరా చేసే సింగూర్,మంజీర పంప్ హౌస్‌లు ఉన్న ప్రాంతాల్లో ఇటీవలి కాలంలో వాతావరణ మార్పుల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది.గాలి దుమారం, వడగండ్ల వానలు,అకాల వర్షాలు తరచూ సంభవించడం వల్ల చెట్లు విరిగి పడటం,విద్యుత్ తీగలు తెగిపోవడం వంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి.ఈ పరిణామాల వల్ల విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడి, నీటి పంపింగ్ ప్రక్రియ తాత్కాలికంగా నిలిచిపోవడం జరుగుతోంది. ఫలితంగా నగరంలోని కొన్ని ప్రాంతాల్లో తాగునీటి సరఫరా ఆలస్యమవడం లేదా అంతరాయం కలగడం జరుగుతోంది.ఈ పరిస్థితులు పాత మంజీరా నీటి సరఫరా వ్యవస్థ పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి.15 నుండి 30 నిమిషాలపాటు మాత్రమే కొనసాగే స్వల్పకాలిక విద్యుత్ అంతరాయాలు కూడా మంజీరా వ్యవస్థకు చెందిన పంపింగ్ స్టేషన్ల కార్యకలాపాలను గణనీయంగా దెబ్బతీస్తున్నాయి. ఆదివారం రోజున జరిగిన విద్యుత్ అంతరాయం కారణంగా మొత్తం కలిపి సుమారు 7 గంటలపాటు పంపింగ్ నిలిచిపోవడంతో షెడ్యూల్ ప్రకారం జరిగే పనులు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. విద్యుత్ సరఫరాలో తరచుగా వచ్చే అంతరాయాలు పంపింగ్ ప్రక్రియను నిలిపివేయడమే కాకుండా, పనితీరు లోపాలు, నీటి ప్రెషర్ లో మార్పులు, స్థిరమైన నీటి సరఫరా అందించడంలో ఆలస్యానికి దారితీస్తున్నాయి. దీని ఫలితంగా పలు ప్రాంతాల్లో నీటి సరఫరా ప్రభావితమవుతోంది. ప్రభావిత ప్రాంతాలు ఆర్.సి. పురం, బీహెచ్ఈఎల్, చందానగర్, మియాపూర్ నగర్, కూకట్‌పల్లి, ఎర్రగడ్డ, ఎస్.ఆర్. నగర్, సనత్‌నగర్ పరిసర ప్రాంతాలలో నీటి సరఫరా షెడ్యూల్లు, లో ప్రెషర్ తో నీటి సరఫరా, కొన్నిసార్లు తాత్కాలిక కొరత వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు.జలమండలి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రభావిత ప్రాంతాలకు నీటి సరఫరాను పునరుద్ధరించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటోంది. అదే సమయంలో, ఇతర ప్రాంతాల్లో సాధారణ నీటి సరఫరా కొనసాగేందుకు కూడా చర్యలు చేపడుతోంది.ఈ సమస్యలపై జలమండలి అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా స్పందిస్తూ, విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకుంటూ వెంటనే మరమ్మతు పనులు చేపడుతున్నారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరించిన వెంటనే పంపింగ్‌ను ప్రారంభించి, నీటి సరఫరా యథావిధిగా కొనసాగించేలా చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైన చోట్ల ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఇబ్బందులు తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో జలమండలి అధికారులు, సిబ్బంది రాత్రింబవళ్లు కృషి చేస్తున్నారని జలమండలి పేర్కొంది. ఇలాంటి సహజ పరిస్థితుల్లో కొంతమేర ఇబ్బందులు తలెత్తడం సహజమని, ప్రజలు దీనిని అర్థం చేసుకుని సహకరించాలని కోరారు.

# గంజాయి సరఫరా చేస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసిన ఆత్మకూరు పోలీస్

**- మూడు లక్షల విలువ గల ఐదు కేజీల గంజాయి స్వాధీనం.**

**- నిందితులు ఉపయోగించిన కారు బైక్ నాలుగు సెల్ ఫోన్స్ సీజ్.**




**సూర్యాపేట జిల్లా ఏప్రిల్ 20 (మీడియా టుడే)–:**
సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలు అరెస్ట్ వివరాలు వెల్లడించిన సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా ఐపిఎస్ .సోమవారం రోజున నమ్మదగిన సమాచారంపై ఆత్మకూరు గ్రామ శివారులో క్రషర్ మిల్లు వద్ద నలుగు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉన్నారని సమాచారం రాగా వెంటనే ఆత్మకూరు పోలీసులు అక్కడికి చేరుకుని నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. వీరిని విచారించగా నిమ్మికలకు చెందిన ఏ1 విరబోయిన భరత్ జాజిరెడ్డిగూడెం కొమ్మాల గ్రామానికి చెందిన ఏ2 అరే విజయ్, సూర్యాపేట రూరల్ ఆరెగూడెం గ్రామానికి చెందిన ఏ3 చెవుల మనోజ్, నిమికల్ గ్రామానికి చెందిన ఏ4 కొడిదల శివ గా గుర్తించడం జరిగింది.వీరిని తనిఖీ చేయగా వీరి వద్ద 5 కేజీల గంజాయి, ఒక కారు, ఒక బైక్, నాలుగు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితులు జలసాలకు విలాసాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలని ఆలోచనతో గంజాయి వినియోగించే అలవాటు ఉండడం తో గంజాయిని తెచ్చి విక్రయించాలని నిర్ణయించుకున్నారు. పథకం ప్రకారం భరత్, విజయ్, మనోజ్ ముగ్గురు కలిసి కొడిదల శివ కు చెందిన మోటార్ సైకిల్ పై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం సీలేరు వెళ్లి సీలేరు ఏరియాలో గంజాయిని కొనుగోలు చేసి తెచ్చారు. ఈ కొనుగోలు చేస్తే తెచ్చిన గంజాయిని పంచుకోవడం కోసం నలుగురు ఆత్మకూరు ఎస్ గ్రామ శివారు క్రషర్ మిల్ వద్దకు రావడం జరిగింది. నమ్మదగిన సమాచారం అందుకున్న ఆత్మకూరు ఎస్ మండల పోలీసులు అక్కడికి చేరుకుని నిందితులను అదులుకోకు తీసుకొని వారి నుండి గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగింది అని ఎస్పీ నరసింహా తెలిపారు. ఇద్దరూ పంచుల సమక్షంలో పంచనమా నిర్వహించి ఐదు కిలోల గాంజాయని మనోజ్ యొక్క కారును, శివ యొక్క బైకును, సెల్ఫోన్లను సీజ్ చేయడం జరిగింది అన్నారు.పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాలు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల ద్వారా గంజాయి నిర్మూలన గంజాయి వినియోగంపై ప్రజలను యువతను చైతన్యవంతం చేస్తున్నామని అయినప్పటికీ ఇలాంటి నిందితుల వల్ల గంజాయి సరఫరా అవుతుందని వీరిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని డ్రగ్స్ గాంజా ఇలాంటి వాటికి అలవాటు పడకూడదని కోరారు. డ్రగ్స్ గంజాయి లాంటి వాటికి సంబంధించిన సమాచారాన్ని పోలీసువారికి తెలియజేయాలని అన్నారు. నిందితులను అరెస్టు చేయడంలో బాగా పనిచేసిన సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ను ఆత్మకూరు ఎస్సై శ్రీకాంత్ ను పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు మీడియా సమావేశం నందు సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ఆత్మకూరు ఎస్సై శ్రీకాంత్ సిబ్బంది ఉన్నారు.

# బసవేశ్వరుడు క్రాంతి పురుషుడు

**సామ్యవాద సాకారానికి పాటు పడిన సమాజ సంస్కర్త బసవేశ్వరుడు**

**- ప్రముఖ సాహితీవేత్త, సోమనాధ కళాపీఠం అధ్యక్షులు డాక్టర్ రాపోలు సత్యనారాయణ**

**పాలకుర్తి లో ఘనంగా 893 వ బసవ జయంతి వేడుకలు**





**జనగామ జిల్లా,పాలకుర్తి, ఏప్రిల్ 20, మీడియా టుడే:–**
బసవేశ్వరుడు క్రాంతి పురుషుడు అని, సామ్యవాద సాకారానికి పాటు పడిన సమాజ సంస్కర్త, ఆదర్శ సమాజ నిర్మాణానికి పునాదులు వేసిన పునీతుడు బసవేశ్వరుడని ప్రముఖ సాహితీవేత్త, సోమనాధ కళాపీఠం అధ్యక్షులు డాక్టర్ రాపోలు సత్యనారాయణ అన్నారు.సోమవారం బసవేశ్వరుని 893 వ జయంతి వేడుకలు పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం పరిసరాలలోని సోమనాథ స్మృతి వనంలో దేవస్థానం, సోమనాధ కళాపీఠం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బసవేశ్వరుని విగ్రహానికి అతిథులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సోమనాథ కళా పీఠం అధ్యక్షులు డాక్టర్ రాపోలు సత్యనారాయణ మాట్లాడారు. ప్రపంచంలో మొదటి సంసద సంస్థ (పార్లమెంట్) రూపకల్పన చేసింది బసవేశ్వరుడని అన్నారు. ఆచారాల పేరుతో పాతుకు పోయిన మూఢాచారాలను ధిక్కరించిన హేతువాదని అన్నారు. అస్పృశ్యత వంటి దురాచారాలను తునుమాడిన వీర శైవుడని, శివ భక్తి అనే ఏక సూత్రంతో ప్రజలను ఏకం చేసిన విశ్వ గురువు అని కొనియాడారు. నేటి రాజకీయాలకు బసవ తత్వం ఆలంబన కావాలని ఆయన ఆకాంక్షించారు.సిపిఐ ఎంఎల్ లేబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా మాట్లాడుతూరాజ్యాంగ నిర్మాణం కూడా బసవేశ్వరుని ఆలోచనా విధానం నుండే రూపకల్పన చేయబడిందని అన్నారు.ప్రభుత్వాలు బసవతత్వాన్ని అవలంబిస్తున్నాయని అబద్ధపు ప్రచారాలు చేసుకుంటున్నాయని, ఆచరణలో పెట్టాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ రాష్ట్ర కన్వీనర్ పులి గణేశ్ గౌడ్ మాట్లాడుతూ రాబోయే కాలంలో బసవ జయంతిని వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు.బహుజన కులాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్మడి రాజుల సాంబయ్య మాట్లాడుతూ బసవేశ్వరుడు సమతా వాది.కేంద్ర ప్రభుత్వం కులాల, మతాల మధ్య అంతరాలను పెంచే ప్రక్రియ కు తెరలేపింది.బసవేశ్వరుని సమతాభావన స్ఫూర్తి ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. పోతన సాహిత్య కళా వేదిక అధ్యక్షులు మాన్యపు భుజేందర్ ఈ ప్రాంతంలోని లింగాయత్ లను ఏకం చేసి బసవ తత్వాన్ని, స్ఫూర్తి ని పెంపొందించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సోమనాథ కళాపీఠం కార్యదర్శి ఇమ్మడి దామోదర్, కోశాధికారి రాపాక విజయ్ సభ్యులు బజ్జూరి వేణుగోపాల్, మేరుగు మధు సూదన్, పాలకుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గూడూరు లెనిన్, దేవస్థానం అర్చకులు దేవగిరి లక్ష్మన్న, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు వీరమనేని హనుమంతరావు, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరుతో ఆలయాల జోలికి వస్తే ఊరుకోం

## - గుడిపూడి రాధాకృష్ణ తీవ్ర హెచ్చరిక









**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 20,మీడియా టుడే.**

ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రతిపాదనతో వివాదంనర్సంపేట నియోజకవర్గంలో ప్రతిపాదిత ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామ సమీపంలోని మట్టి కోట ప్రాంతంలో ఈ పాఠశాలను నిర్మించాలన్న ప్రభుత్వ యోచన వెలుగులోకి రావడంతో స్థానిక ప్రజల్లో ఆందోళనలు మొదలయ్యాయి.

**చారిత్రక శివాలయం అవశేషాలే వివాదానికి కేంద్రం**

ఈ ప్రాంతంలో పురాతన శివాలయం అవశేషాలు ఉండటమే ప్రధాన వివాదాంశంగా మారింది. చారిత్రకంగా, ఆధ్యాత్మికంగా ప్రాధాన్యం కలిగిన ఈ ప్రదేశాన్ని విద్యాసంస్థ కోసం ఉపయోగించడం సరైందా అన్న ప్రశ్న స్థానికంగా చర్చనీయాంశమైంది.

**బీజేపీ నాయకుడు రాధాకృష్ణ తీవ్ర అభ్యంతరం**

ఈ అంశంపై బీజేపీ వరంగల్ జిల్లా కార్యదర్శి, నర్సంపేట నియోజకవర్గ సంస్థాగత కన్వీనర్ గుడిపూడి రాధాకృష్ణ స్పందిస్తూ ప్రభుత్వ నిర్ణయంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అభివృద్ధి అవసరం ఉన్నప్పటికీ, చారిత్రక కట్టడాలు, ఆలయాల పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.

**కాకతీయుల కాలం నాటి మట్టి కోట ప్రాధాన్యం**

రాధాకృష్ణ వివరాల ప్రకారం, కాకతీయుల కాలంలో ప్రతాపరుద్రుడు పరిపాలనలో భాగంగా సుల్తానుల దాడులను ఎదుర్కొనేందుకు అశోక్ నగర్ పరిసర ప్రాంతాల్లో మట్టి కోటలు నిర్మించబడ్డాయి. ఆ కోటలో శివాలయం కూడా నిర్మించబడినట్టు చారిత్రక ఆధారాలు ఉన్నాయని తెలిపారు.

**ముష్కర దాడులు, తవ్వకాలతో ధ్వంసమైన ఆలయం**

కాలక్రమేణా జరిగిన దాడులు, గుప్తనిధుల కోసం జరిగిన తవ్వకాల వల్ల శివాలయం తీవ్రంగా దెబ్బతిని ధ్వంసమైందని ఆయన తెలిపారు. అయినప్పటికీ, ఆలయ అవశేషాలు ఇప్పటికీ అక్కడ ఉన్నాయని చెప్పారు.

**14 ఎకరాల భూమిపై స్పష్టత కోరిన రాధాకృష్ణ**

ఆలయానికి సంబంధించిన సుమారు 14 ఎకరాల భూమి ఉన్నట్లు సమాచారం ఉందని పేర్కొంటూ, ఆ భూములపై రికార్డులు సేకరించి దేవాదాయ శాఖ పరిధిలోకి వస్తాయా లేదా అన్నది అధికారులు వెల్లడించాలని డిమాండ్ చేశారు.

**పురావస్తు, దేవాదాయ శాఖలపై బాధ్యత**

పురాతన ఆలయాల పరిరక్షణ బాధ్యత పురావస్తు శాఖ, దేవాదాయ శాఖలపై ఉందని రాధాకృష్ణ గుర్తుచేశారు. ఈ అంశంపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి నివేదిక ప్రజలకు వెల్లడించాలని సూచించారు.

**శివాలయం పునర్నిర్మాణం డిమాండ్**

ధ్వంసమైన శివాలయాన్ని పునర్నిర్మించి, దాన్ని చారిత్రక-ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది ప్రాంతీయ చరిత్రకు ప్రతీకగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

**గ్రామ ప్రజల్లో అసంతృప్తి వెల్లువ**

అశోక్ నగర్ గ్రామ ప్రజలు కూడా మట్టి కోటను తొలగించవద్దని స్పష్టంగా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ కోట గ్రామానికి గుర్తింపుగా నిలిచిందని, దాన్ని తొలగిస్తే గ్రామ చరిత్ర మసకబారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-వేయి స్తంభాల గుడితో సంబంధాల ఆరోపణలు**

పలువురు గ్రామస్తులు ఈ శివాలయం పురాణ కాలానికి చెందినదని, వేయి స్తంభాల గుడితో సంబంధాలు ఉన్నాయనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారికంగా పరిశీలన జరపాలని వారు కోరుతున్నారు.

**ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను మార్పిడి చేయాలని డిమాండ్**

విద్యాసంస్థ అవసరం ఉన్నప్పటికీ, ఈ ప్రదేశాన్ని కాకుండా మరో అనుకూల ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించాలని రాధాకృష్ణ సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా స్కూల్ అవసరం ఉన్నప్పటికీ, చారిత్రక ప్రదేశాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

**ఉద్యమానికి సిద్ధమని హెచ్చరిక**

“మేము అభివృద్ధికి వ్యతిరేకం కాదు. కానీ అభివృద్ధి పేరుతో ఆలయాలను తొలగించడం అసలు సహించము” అని రాధాకృష్ణ ఘాటుగా హెచ్చరించారు. అవసరమైతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని తెలిపారు.

**అధికారుల ముందున్న సవాల్**

ఒకవైపు విద్యాసంస్థ అవసరం, మరోవైపు చారిత్రక, ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణ -ఈ రెండింటి మధ్య సమతుల్యత సాధించడం అధికారులకు సవాల్‌గా మారింది. ప్రజల భావోద్వేగాలను గౌరవిస్తూ ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తి స్థాయిలో ప్రారంభం కావాలి

**ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకతకై మూడు దశల్లో టోకెన్ ల జారీ**

**ఎఐ సహాయంతో దగ్గర మిల్లుకే ట్యాగ్ - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ 20, మీడియా టుడే:-**

రైతులకు ఇబ్బంది లేకుండా (మంగళవారం) రేపటిలోగా జిల్లాలో అన్నీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కావాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేసారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పైన సోమవారం ఐకేపీ, మెప్మా, పిఏసిఎస్ సిబ్బందితో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో యాసంగి సీజన్ కి సంబందించి ధాన్యం కొనుగోళ్ల కై ప్రత్యేక చర్యలు తీసుకున్నామని రైతులకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాఫీగా కొనుగోలు ప్రక్రియ జరగాలన్నారు. ఈ యాసంగి లో ధాన్యం కొనుగోలు కోసం 3 దశల ద్వారా స్లిప్ లు ఇవ్వడం వల్ల...రైతులకి సమయం ఆదా అవుతుందని రద్దీ కూడా తగ్గి రైతులు వేచి చూసే అవసరం లేకుండా వేగంగా ధాన్యం కొనుగోలు అవుతుందన్నారు.ఒకటి రైతుకు, మరొకటి ఏఈఓకు, ఇంకొకటి కొను గోలు కేంద్రం నిర్వాహకుల వద్ద టోకెన్ పద్దతి ఉంటుందని ఈ టోకెన్లలో ధాన్యం రకం, కోత తేదీ, అంచనా దిగు బడి (క్వింటాళ్లలో), కొనుగోలు కేంద్రం, మండలం, ధాన్యం తీసుకు రావాల్సిన తేదీ వంటి వివరాలు ఉండాలన్నారు.త్వరగా వరి కోతలు పూర్తి చేసుకున్న రైతులకు మొదటి ప్రాధాన్యం ఇచ్చి టోకెన్ ఇవ్వాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి కాంట వెంటనే అదే రోజూ ట్యాగ్ చేసిన మిల్ కి తరలించాలన్నారు.రవాణాలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎఐ సహాయంతో ప్రతీ కేంద్రానికి దగ్గర ఉన్న రైస్ మిల్ కి ట్యాగ్ చేయడం జరిగిందన్నారు. ఏ మిల్ కి ట్యాగ్ అయ్యిందో నిర్వాహకులు చూసుకోవాలన్నారు. కొనుగోలుకు




సంబందించి ఏ రోజుకి ఆరోజు నివేదికలను ఎలాంటి ఆలస్యం లేకుండా సమర్పించాలన్నారు.టోకెన్ పద్దతి ప్రకారమే కొనుగోలు జరగాలనిప్రతీ సెంటర్ లో నియమ నిబంధనలను తెలుపుతూ ఫ్లెక్సీ పెట్టాలని అలాగే సన్నరకం ధాన్యంకి బోనస్ ఇస్తున్న సమాచారం కుడా ఉండాలన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద కొన్ని ఐకేపీ సంఘాలకు కేంద్రాలను మంజూరు చేయడం జరిగిందని ధాన్యం కొనుగోలులో ఆయా కేంద్రాలు ఆదర్శంగా ఉండాలన్నారు.కేంద్ర నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని నిర్లక్ష్యం గా ఉంటే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీసీ లో అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, డిఎం సివిల్ సప్లై, ఇంచార్జి డి ఆర్డీవో , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, ఏపీఎం లు, సీసీ లు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**యాచారం,మార్చి20(మీడియా టుడే)**

మండలంలోని నందివనపర్తి గ్రామంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో టీజీఐఐసీ రూ.40 లక్షల సీసీ రోడ్ల నిర్మాణ పనులకు సోమవారం బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రోడ్డు పనులను నాణ్యతతో చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కోరారు.ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నుకం శ్రీలత మహేందర్, తెలగమల్ల భవాని నరేందర్,బాబర్,సబావట్ హరీశ్వర్,మూలి రమేష్, కాంగ్రెస్ నాయకులు నర్రే శ్రీశైలం,షాహిద్, తెలుగమల్ల రవి, బండి అలెగ్జాండర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 22న కో అప్షన్ సభ్యుల ఎన్నిక

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 20:**

రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో ఈ నెల 22న ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి...కో అప్షన్ సభ్యుల ఎన్నిక నిర్వహిస్తున్నట్లు కమిషనర్ నాగరాజు తెలిపారు. నాలుగు కో ఆప్షన్ పదవులకు పురపాలికలో ప్రత్యేక అనుభవం కలిగిన కేటాగిరిలో 8 దరఖాస్తులు, అల్పసంఖ్యాక కేటగిరిలలో 11 దరఖాస్తులు రాగా...మొత్తంగా 19 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

**ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు మదుపు వేణుగోపాలరావు**



**ఇబ్రహీంపట్నం, మార్చి20(మీడియా టుడే)**

ఆటో డ్రైవర్ల అందరూ కూడా ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని ఇబ్రహీంపట్నం ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు మదుపు వేణుగోపాలరావు అన్నారు.ఇబ్రహీంపట్నంలోని గురునానక్ రూట్40 మంది ఆటో డ్రైవర్లకు సోమవారం డ్రెస్ కోడ్ అందజేశారు.ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ రోడ్లపై తిరుగుతున్న ప్రతి ఆటో కూడా ట్రాఫిక్ రూల్స్ ను కచ్చితంగా పాటించి ప్రయాణికులను జాగ్రత్తగా గమ్యానికి చేర్చడంతోపాటు ఆటో డ్రైవర్ల అందరూ తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.ప్రతి ఆటో డ్రైవర్ కస్టమర్ల పట్ల వినయంగా ప్రవర్తించాలి. ప్రతి ఆటో డ్రైవర్ లైసెన్స్ కలిగి,ఇన్సూరెన్స్ ఫిట్నెస్ చేయించుకోవాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వాన్ని ఫిట్నెస్ ఇన్సూరెన్స్ చార్జీలు తగ్గించి ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని డిమాండ్ చేశారు. ఉచిత మహిళా బస్ సౌకర్యం వల్ల ఆటో కార్మికుల జీవితాలు రోడ్డున పడ్డా వారికి 12 వేల రూపాయలను కార్మికులకి వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కాకి సత్యకుమార్,మడుపు రంజిత్ కుమార్,వెంకటేష్, వెంకటేష్,ప్రభుదాస్, ప్రవీణ్,లడ్డు, మాదాసు,రవితదితరులు పాల్గొన్నారు.

# రైతులుచెరుకుసాగునుపెంచికర్మాగారంఅభివృద్ధికిరైతులఅభివృద్ధికి సహకరించండి

**మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీ లిమిటెడ్ ఎండి రామకృష్ణయ్య**

**2025-26 చెరకుగానుగాడు సీజన్‌లోవివిధరంగాల్లోఅధిక**

**దిగుబడులుసాధించినరైతులకు సన్మానం**



**నేలకొండపల్లి ఏప్రిల్ 23 మీడియా టుడే**

మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ పరిధిలోని 2025 2026 చెరుకుగానుగాడు సీజన్లో ఫ్యాక్టరీ పరిధిలోని వివిధ రంగాలలో అధిక దిగుబడులు సాధించిన రైతులకుమేనేజింగ్ డైరెక్టర్ నామా కృష్ణయ్య. సోమవారంకర్మాగారంలో సన్మానించి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా కృష్ణయ్య కర్మాగారం ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలోఆయనమాట్లాడుతూ. ఈ సంవత్సరం సకాలంలో రైతులకు చెరుకు బిల్లులు చెల్లించామని చెప్పారు.గత రెండు సంవత్సరాలుగా కర్మాగారం పరిధిలో చెరకు విస్తీర్ణం బాగా తగ్గిందని . ఫలితంగా లక్ష టన్నుల చెరుకుకూడా గానుగాడ లేదని ఆయన చెప్పారు.అందువలన కర్మాగారం బాగా నష్టాల్లో ఉందని అయినప్పటికీ ఈ ప్రాంతంలో ఉన్న రైతుల ఉద్యోగుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని ఈ ఫ్యాక్టరీని నడిపిస్తున్నామని ఆయన చెప్పారు. కర్మాగారం పరిధిలో రైతులు చెరకు సాగు విస్తీర్ణం పెంచి కర్మాగారం కనీస గానుగాడు సామర్థ్యం పెంచేందుకు కృషి చేయాలని ఆయన రైతులకు సూచించారు. ప్రతి సంవత్సరంనాలుగు లక్షల టన్నులకు తగ్గకుండా చెరకు పండించి కర్మాగారానికి సరఫరా చేస్తేఫ్యాక్టరీనిల దొక్కుకుంటుందని ఆయన చెప్పారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 42 చక్కెర కర్మాగారాలు ఉండగా ప్రస్తుతం రెండు రాష్ట్రాలలో కేవలం11 కర్మాగారాలు మాత్రమే నడుస్తున్నాయని ఆయన చెప్పారు. కర్మాగారాలకు సరిపడా చెరకు లభ్యత లేక ఆయా యాజమాన్యాలు కర్మాగారాలు నడపలేకపోతున్నాయనీ. మన కర్మాగారంలో చెరకు సాగు విస్తీర్ణం తగ్గి కర్మాగారం నష్టాల్లో ఉన్నప్పటికీ కర్మాగారం నడిపిస్తున్నామని ఆయన చెప్పారు.రైతులకుసాగు ఖర్చులు పెరిగిన దృష్ట్యా మన రికవరీ ప్రకారం వచ్చిన చెరకు మద్దతు ధర కంటే రూ.210లు కలిపిఅధికధరచెల్లించు చున్నామన్నారు.విత్తన రాయితీ మరియు ఉచితంగా ఇచ్చే చెక్కెరతో కలిపి టన్ను ఒక్కటికి రూ.3,768.00 చెల్లించుచున్నామని కృష్ణయ్య చెప్పారు.ఈ సన్మాన సభ ముఖ్య ఉద్దేశ్యం రైతుల్లో పోటీ తత్వాన్ని పెంచి, తద్వారా రైతులుఅందరూ అధిక దిగుబడులు సాధించి చెరకు సాగు మిగిలిన పంటల కంటే లాభసాటిగా ఉండేలా ప్రోత్సహించటానికేనని రైతులంతా దీన్ని దృష్టిలో పెట్టుకొని అధిక దిగుబడులు సాధించాలని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏవీపీ శ్రీ కోటయ్య, సీనియర్ జీఎం వెంకటేశ్వర్లు,డీజీఎం కేన్ కె. అప్పారావు, ఏజీఎం హెచ్ఆర్ నరేష్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

# రైతును రాజు చేయడమే లక్ష్యం

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**ముస్తాబాద్ మండలం నామాపూర్‌లో నీటి పారుదల శాఖ భవనాన్ని**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 20**
రైతును రాజు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఎస్డీఎఫ్ నిధులు రూ.31 లక్షలతో ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలో నిర్మించిన ఉప కార్య నిర్వహక ఇంజనీర్, ఇరిగేషన్ సబ్ డివిజన్ నెంబర్ - 4 కార్యాలయ భవనాన్ని సోమవారం ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్ట్ లను పూర్తి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నారని వివరించారు. సాగు అభివృద్ధి పనులు చేయిస్తున్నారని పేర్కొన్నారు. నీటి పారుదల ప్రాజెక్ట్ ల పనులు వేగంగా పూర్తి చేసేందుకు .. రైతులకు ఉత్తమ సేవలు అందించేందుకు ప్రభుత్వం నీటి పారుదల శాఖకు భవనాలు నిర్మిస్తుందని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్రంలో ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి, సంక్షేమ పనులు ప్రజల్లోకి తీసుకువెళ్లడం, భవిష్యత్ ప్రణాళికలు రచించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో పారిశుధ్య పనులు, రెసిడెన్షియల్ విద్యార్థులు, ప్రజలకు ప్రత్యేక వైద్య పరీక్షలు చేయించామని, అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహిం చామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి.. సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రాఘవేందర్, తహసీల్దార్ ఫరూఖ్, ఎంపీడీవో లచ్చాలు, సర్పంచ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అందరం కలిసికట్టుగా పనిచేస్తే

# కరీంనగర్ అభివృద్ధిని ఆపే నాథుడే ఉండబోరు

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మీడియా టుడే , ఏప్రిల్ 20 :**
కరీంనగర్ లో పలు అభివృద్ధి పనులకు సంబంధించి శంకుస్థాపనల అనంతరం బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ అతి త్వరలో గల్లీగల్లీలో గుంతలు పడ్డ రోడ్ల స్థానంలో నూతన రోడ్ల పనులు ప్రారంభిస్తాం.కరీంనగర్ చెరువులను మినీ పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతాం మురుగు నీరు చెరువుల్లోకి వెళ్లకుండా చర్యలు తీసుకుంటాంకేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి.మేయర్, డిప్యూటీ మేయర్ లతో కలిసి కరీంనగర్ చెరువుల సుందరీకరణ పనులకు శంకుస్థాపన.మూడు చెరువుల పునరుజ్జీవానికి రూ.5.82 కోట్లు విడుదల.పనులు పూర్తయితే అందంగా మారనున్న చెరువులురాజకీయాలు, పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేస్తే కరీంనగర్ లో అభివృద్ధిని అడ్డుకునే నాథుడే ఉండబోరని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో మెయిన్ రోడ్ల నిర్మాణం పూర్తయ్యిందన్నారు. ఇకపై గల్లీ గల్లీలో గుంతలు పడ్డ రోడ్లపై ద్రుష్టి సారించామన్నారు. అతి త్వరలోనే గల్లీల్లో నూతన రోడ్లను నిర్మిస్తామని వెల్లడించారు. కరీంనగర్ లోని కొత్తపల్లి, తీగలగుట్టపల్లి, రేకుర్తి చెరువులను అమ్రుత్ నిధులతో పునరుద్దరించి మినీ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, కార్పొరేటర్ జయశ్రీ, పలువురు బీజేపీ కార్పొరేటర్లతో కలిసి తీగలగుట్టపల్లి, కొత్తపల్లి చెరువుల పునరుద్దరణ పనులకు కేంద్ర మంత్రి బండి సజయ్ శంకుస్థాపన చేశారు. ఆయా చెరువుల చుట్టూ అధికారులు, మేయర్, డిప్యూటీ మేయర్లతో కలిసి కలియ తిరిగారు. అమ్రుత్ 2 కింద విడుదలైన కేంద్ర నిధులతో చేపట్టబోయే పనులపై ఆరా తీశారు. అభివృద్ధిలో కరీంనగర్ దూసుకుపోతోంది. కార్పొరేషన్ పరిధిలో ఇప్పటికే మెయిన్ రోడ్ల నిర్మాణం పూర్తయ్యింది. ప్రస్తుత కార్పొరేషన్ పాలకవర్గమంతా రాజకీయాలకు అతీతంగా గల్లీలో ఉన్న రోడ్లను నిర్మించాలని నిర్ణయించింది. రాజకీయాలకు అతీతంగా కార్పొరేటర్లంతా పని చేస్తుండటం సంతోషంగా ఉంది. ఇదే విధంగా పార్టీలకు, రాజకీయాలు అతీతంగా కలిసి కట్టుగా పనిచేస్తే కరీంనగర్ అభివృద్ధిని ఆపే నాథుడే ఉండరు. కేంద్రం నుండి నిధులు తీసుకొస్తాం. రాష్ట్రం నుండి నిధులు రాబడతాం. తిరుగులేని అభివృద్ధి సాధిస్తాం. అభివృద్ధిలో కరీంనగర్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా.

# ఘనంగా శ్రీ మహాత్మా బసవేశ్వర 893 వ జయంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి**




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 20 :**
సోమవారం బసవేశ్వర జయంతి కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యుడు సురేష్ శెట్కర్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, హైదరాబాద్ సీపీ సజ్జనార్, బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, మాజీ ఎంపీ బీబీ పాటిల్, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాలమయాదేవి ,ఇతర ముఖ్య నేతలు, అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.ప్రజలకు సమానత్వం, సామాజిక న్యాయం, నైతిక విలువలతో కూడిన జీవన విధానాన్ని బోధించిన మహానుభావుడు బసవేశ్వరుడు వారి జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నా.బసవేశ్వరుని ఆలోచన విధానంలో మారుతున్న కాలానికి అనుగుణంగా వారి జీవితాన్ని సంకల్పాన్ని వారి ఆశయాలు తెలుసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం వీరికి కార్పొరేషన్ ఏర్పాటు చేసింది.బసవేశ్వర భవన నిర్మాణానికి సంబంధించి త్వరలోనే శంకుస్థాపన చేస్తాం.ప్రభుత్వమే కాదు బసవేశ్వర వారసులు భాగస్వామ్యం కావాలి.బసవేశ్వరుని సంకల్పంతో రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర ద్వారా ముందుకు కదిలారు.వచ్చే తరం బసవేశ్వరుని ఆలోచన విధానాలు తెలియచెప్పుతాంబసవేశ్వరుడు సమాజంలో కుల వివక్షను నిర్మూలించడానికి, ప్రతి మనిషి సమానమే అనే భావనను వ్యాప్తి చేయడానికి జీవితాన్ని అంకితం చేశారు. "కాయకమే కైవల్యం" అనే ఆయన సందేశం ద్వారా కష్టపడి పనిచేయడం, స్వీయ గౌరవంతో జీవించడం అనే విలువలను ప్రజలకు అందించారు. మహిళలకు సమాన హక్కులు కల్పించాలనే ఆలోచనతో ఆయన చేసిన సంస్కరణలు నేటికీ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయి.సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపారమైనది. న్యాయం, సమానత్వం, ధర్మం అనే మూడు సూత్రాలతో ఆయన చూపిన మార్గం ప్రస్తుత తరాలకు కూడా మార్గదర్శకంగా నిలుస్తోంది. ప్రజలందరూ బసవేశ్వరుడు బోధించిన విలువలను ఆచరణలో పెట్టి, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిస్తున్నా.

# జనంలోకి జనసేన

**విజయవాడ,** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అధికార కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్నజనసేన పార్టీ, సంస్థాగత బలోపేతంపై పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ దిశగా పటిష్టమైన కార్యాచరణను రూపొందించారు. కేవలం ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండటమే కాకుండా, పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడానికి, రాబోయే ఐదేళ్లలో ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచడానికి త్రిశూల వ్యూహం అమలు చేయాలని ఆయన తన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.జనసేన పార్టీ శాసనసభా పక్ష సమావేశం శనివారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగింది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో పాటు పలువురు పార్టీ కీలక నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో పవన్ కల్యాణ్ కొన్ని కీలక అంశాలను పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేయడంలో భాగంగా, ప్రతి ఐదు నియోజకవర్గాలకు ఒక ఎమ్మెల్యేను ఇన్ ఛార్జ్ గా నియమించారు. ఈ ఇన్ ఛార్జ్‌లు తమకు కేటాయించిన నియోజకవర్గాల్లో పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షించడం, స్థానిక నాయకత్వాన్ని సమన్వయం చేయడం, సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో సహాయపడటం వంటి ముఖ్య బాధ్యతలను నిర్వర్తించాల్సి ఉంటుంది. కేవలం జనసేన పార్టీ బలోపేతం గురించే కాకుండా, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ఇచ్చిన హామీలు, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరేలా చూడటం, పారదర్శక పాలన అందించడంలో క్రియాశీలక పాత్ర పోషించడం దీని ఉద్దేశం.

# మహిళా ఓటు బ్యాంక్ పై కన్ను



**రాజమండ్రి,**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మహిళా ఓటు బ్యాంకు ఎప్పటినుంచో కీలకపాత్ర పోషిస్తోంది. గత ఎన్నికల్లో వైసీపీ దీనిపై పెద్ద ఎత్తున ఆధారపడింది. ఆ సమయంలో దాదాపు 40 శాతం ఓట్లు ఆ పార్టీకి వచ్చాయి. అధికారంలోకి రాకపోయినా 11 సీట్లు మాత్రమే గెలుచుకున్నప్పటికీ ఓటు శాతంలో మాత్రం గణనీయమైన స్థాయిని సాధించింది. ఈ ఓటింగ్‌లో మహిళల శాతం 26 పైగానే ఉందని పార్టీ వర్గాలు చెప్పాయి. అందువల్లమహిళలు తమకు పూర్తిగా అండగా ఉన్నారని, వారు నిజంగా "మహిళా పార్టీ" అనిపించుకున్నామని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పలుమార్లు ప్రస్తావించారు.కానీ 2024 ఎన్నికల తర్వాత పరిస్థితులు మెల్లగా మారుతున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పుడు మహిళల ఓటు బ్యాంకును ఆకర్షించే దిశగా వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నారు. ఎన్నికల ముందు వాగ్దానం చేసిన పథకాలతో పాటు మరికొన్ని కొత్త పథకాలను ఆయన ప్రవేశపెట్టారు. ఇప్పటికే "సూపర్ సిక్స్" కింద ఆర్టీసీ లో మహిళలకు ఉచిత ప్రయాణం, "తల్లికి వందనం" పథకాలను అమలు చేస్తున్నారు. దసరాసందర్భంగా మరో రెండు ముఖ్యమైన పథకాలను మహిళలకు అంకితం చేయబోతున్నారని అధికార వర్గాల సమాచారం.అవి ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, ఎన్టీఆర్ కళ్యాణ లక్ష్మి పథకాలు. విద్యాలక్ష్మి పథకం కింద బాలికలు తమ చదువును ఉన్నత స్థాయికి కొనసాగించేందుకు సులభ వడ్డీ రుణాలు పొందే అవకాశం ఉంటుంది. ఒక్కొక్కరికి లక్ష రూపాయల వరకు రుణం బ్యాంకుల ద్వారా అందించనున్నారు. వీటిని సులభమైన ఈఎంఐల రూపంలో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా పెళ్లి చేసుకునే యువతులకు కూడా ఒక్కొక్కరికి లక్ష రూపాయల రుణాన్ని అందజేయాలని నిర్ణయించారు.ఈ రెండు పథకాలు కూడా మధ్యతరగతి, పేద కుటుంబాల మహిళలకు ఉపయుక్తంగా మారుతాయని ప్రభుత్వం నమ్ముతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయం ప్రకారం ఈ పథకాలు మహిళా ఓటు బ్యాంకును మరింత బలపరుస్తాయి. వైసీపీ ఇప్పటి వరకు మహిళా ఓటర్లను తమ అంకితభావంతోనే నిలుపుకుంటామనుకుంది. కానీ కొత్తగా వస్తున్న సంక్షేమ పథకాల వల్ల ఆ వ్యూహం తప్పిపోతుందేమోనన్న ఆందోళన వారికి పెరుగుతోంది.అసలైన పరీక్ష మాత్రం రాబోయే ఎన్నికలలోనే ఉంటుంది. మహిళలకు అందిస్తున్న ఈ సహాయాలు ఏ పార్టీకి లాభం చేకూరుస్తాయో, ఎవరికీ నష్టం కలిగిస్తాయో అనేది ఆ సమయానికే తేలుతుంది. కానీ ఇప్పటివరకైతే, మహిళల మద్దతు కోసం రెండు ప్రధాన పార్టీల మధ్య పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారినట్టే కనిపిస్తోంది.

# రియల్ రంగానికి బూమ్...



**విశాఖపట్టణం,**
ఆంధ్రప్రదేశ్‌లో రియల్ ఎస్టేట్ రంగం తిరిగి గాడిలో పడటానికి ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తోంది. భవన నిర్మాణ , లేఅవుట్ ఆమోదాల సరళీకరణ, సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థ, అమరావతి అభివృద్ధికి స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు, భూ వివాదాల తగ్గింపు వంటి అనేక చర్యలు తీసుకుంది.రాష్ట్ర ప్రభుత్వం ఏపీ భవన నియమాలు-2017,ఏపీ భూమి అభివృద్ధి నియమాలు-2017లో మార్పులు తీసుకుని, రియల్ ఎస్టేట్ రంగాన్ని బలోపేతం చేసింది. లేఅవుట్‌లలో కనీస రోడ్డు వెడల్పును 12 మీటర్ల నుంచి 9 మీటర్లకు తగ్గించారు. గేటెడ్ కమ్యూనిటీలకు , హై-రైజ్ భవనాలకు ఆమోదాలు సరళీకరించారు. 30మీటర్లకు పైబడిన భవనాలకు మాత్రమే పర్యావరణ డెక్ అనుమతులు అవసరం, ఐదు అంతస్తులకు దిగువ భవనాలకు ఆమోదాలు అవసరం లేదు. 500 చదరపు మీటర్లు మించిన ప్లాట్లలో సెల్లార్లు నిర్మించవచ్చు. టీడీఆర్ బాండ్ కమిటీలో రెవెన్యూ అధికారులు, సబ్-రిజిస్ట్రార్లను తొలగించి, ప్రక్రియలను వేగవంతం చేశారు.దేశంలో మొదటిసారిగా భవన, లేఅవుట్ ఆమోదాలకు ఏకీకృత సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థను అమలు చేస్తున్నారు. ఇది బిల్డర్లకు సమయాన్ని ఆదా చేస్తుంది. హై-రైజ్ భవనాలకు సడలింపులు, నాన్-హై-రైజ్ భవనాల ఎత్తును 18 మీటర్ల నుంచి 24 మీటర్లకు పెంచారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ రేట్లను 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడం, రెపో రేట్ కట్‌తో హౌసింగ్ లోన్లు చౌకగా దొరకడం మరింత మేలు చేస్తోంది.నాలా చట్టాన్ని రద్దు చేసి, వ్యవసాయ భూములను నాన్-అగ్రికల్చరల్ ఉపయోగాలకు మార్చడానికి సౌలభ్యం కల్పించారు. విశాఖపట్నం, విజయవాడలో మెట్రో రైలు, భోగాపురం ఎయిర్‌పోర్ట్, హైవేల విస్తరణ వంటి మౌలిక సదుపాయాలు కూడా రియల్ ఎస్టేట్ రంగానికి బలం చేకూరుస్తున్నాయి. ఈ నిర్ణయాలతో రాష్ట్ర రియల్ ఎస్టేట్ రంగం 2025లో 15-20 శాతం వృద్ధి చెందుతుందని నిపుణులు అంచనాలు మార్కెట్ వర్గాలు వేస్తున్నాయి.